RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ 03 అక్టోబర్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:108

# గాంధీయిజమే ప్రపంచానికి మార్గదర్శకం

**గాంధీని హత్య చేసిన గాడ్సే భావజాలాన్ని వ్యతిరేకించాలి**

**స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ ఆలోచనలతో సంబంధం లేనివారు చరిత్రను వక్రీకరిస్తున్నారు.**

**గాంధీ సిద్ధాంతాల స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం.. ప్రజా పాలన అందులో భాగంగానే 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు': డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

అహింస, సత్యాగ్రహం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి మహాత్మా గాంధీ ఆలోచనలే ప్రపంచానికి మార్గదర్శకాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలోనే అసమానతలు, వివక్ష, అవమానాలు లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, టీపీసీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు.



మిగతా 2 లో

# బాపూఘాట్‌లో మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



హైదరాబాద్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపూఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మహాత్మా గాంధీ సమాధికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

సత్యం, అహింస, శాంతి మార్గాల్లో నడిచి భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మా గాంధీ అందించిన సేవలను ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ స్మరించుకున్నారు.

గాంధీజీ చూపిన మార్గంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

బాపూఘాట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

సామాజిక సమానత్వం, శాంతి, సౌభ్రాతృత్వం, అహింసా మార్గాలను ప్రజలు ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి ని కలిసిన హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయడానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్ తో ఒప్పందం చేసుకున్నాయి. హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు, జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ప్రతినిధులు ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ రెండు సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్ కు సహకారం అందిస్తాయి.

నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ సీఎండీ శేఖర్ రెడ్డి , సీఈఓ అనిల్ బాబు తో కలిసి రూ. 5.17 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు అందించారు.

వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ ప్రతినిధి డి. సుమంత్ గారు, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు అందించారు. ఒక మంచి కార్యక్రమానికి నిధులు అందించి సహకరించడానికి ముందుకు వచ్చిన సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిఅభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి , హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ తో పాటు ఇతర ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి సెంట్రలైజ్డ్ కిచెన్లను ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. నవంబర్ 30వ తేదీలోగా ఈ కిచెన్ల ఏర్పాట్లు పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని, విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల కేలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని చెప్పారు.

బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్‌ను అందించే విధంగా చూడాలని, జీవితకాలం కొనసాగించాల్సిన ఈ కార్యక్రమం కాబట్టి సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సూచించారు.



# దానం ఎన్నిక రద్దయితే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా నన్నే ప్రకటించాలి: విజయారెడ్డి

**ఖైరతాబాద్ ఉపఎన్నికపై కొనసాగుతున్న ఉత్కంఠ**

**దానం గెలుపును సవాల్ చేసిన విజయారెడ్డి**

**పిటిషన్‌పై తనకు పూర్తి నమ్మకముందన్న నేత**

**దానం ఎన్నిక రద్దయితే తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని వాదన**

**పిటిషన్ తేలే వరకు ఉపఎన్నిక వద్దన్న విజయారెడ్డి**

ఖైరతాబాద్ ఉపఎన్నికపై ఉత్కంఠ కొనసాగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపును సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే వరకు ఉపఎన్నిక నిర్వహించవద్దని ఆమె హైకోర్టును కోరారు. తాజాగా మీడియాతో మాట్లాడిన విజయారెడ్డి.. ఈ కేసుపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. దానం నాగేందర్ ఎన్నికను సవాల్ చేస్తూ తాను ఎన్నికల పిటిషన్ వేశానని విజయారెడ్డి తెలిపారు. తన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని నమ్ముతున్నానన్నారు. దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని కోర్టు తేల్చితే.. తనను ఎమ్మెల్యేగా ప్రకటించే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

ఎన్నికల పిటిషన్ తేలకముందే ఉపఎన్నిక నిర్వహించే అవకాశంపై కూడా విజయారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ తన పిటిషన్‌ను పక్కన పెట్టి ఉపఎన్నికకు వెళ్లే ప్రయత్నం జరిగితే.. దానికి గల కారణాలపై మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు. ఇదిలా ఉంటే ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నిర్వహణపై ఈసీ తాజాగా హైకోర్టుకు తన వైఖరిని స్పష్టం చేసింది. విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉపఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై అధికారిక అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 6కి వాయిదా వేసింది.

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఆయన అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో ఉపఎన్నికకు మార్గం ఏర్పడింది. అయితే విజయారెడ్డి ఎన్నికల పిటిషన్ కారణంగా ఇప్పుడు ఉపఎన్నిక వ్యవహారం మళ్లీ న్యాయపరమైన చిక్కుల్లో పడింది. ఉపఎన్నిక జరిగితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉందని విజయారెడ్డి అన్నారు.





# జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా , రేవంత్ రెడ్డి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్‌హౌస్‌లోని బాపూ ఘాట్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మహాత్ముడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాపూ ఘాట్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ మ్యూజియంను గవర్నర్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , మహమ్మద్ అజారుద్దీన్ , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు.

అలాగే, ప్రభుత్వ సలహాదారులు వీ హనుమంత రావు , హర్కర వేణుగోపాల్ , ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్ , రామచంద్ర నాయక్ , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , డీజీపీ సీవీ ఆనంద్ , ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ప్రజాబలం

03 అక్టోబర్ 2026 శనివారం

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

అమెరికా వెళ్లాలి.. డాలర్ డ్రీమ్స్ నెరవేర్చుకోవాలి' అని భారత్‌లోని సగటు యువతలో చాలామంది ఆశపడుతూ ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అక్కడి విదేశీ విద్యార్థులు, యువత ఆశలపై నీళ్లు చల్లడం ప్రారంభించారు.ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓఎస్.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.అమెరికాలో ఓఎస్ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.కానీ ఇక్కడా సవాళ్లు తప్పడం లేదు!విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.హెచ్-1బీ వీసా చార్జీలు అనూహ్యంగా పెంచడమే కాక, విద్యార్థి వీసాలపై వచ్చే వారిపై కఠిన నిబంధనలు విధించారు. దీంతో అక్కడ ఉంటున్న ఇండియన్స్ సహా ఇతర దేశస్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గడమే కాక, ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది.హెచ్-1బీ వీసా కింద నియామకాలు తగ్గించి స్థానికులనే నియమించుకోవడం మెల్లిగా ప్రారంభించాయి. డాలర్ల సంపాదన లక్ష్యానికి ట్రంప్ దెబ్బకొట్టడంతో అమెరికాకు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పోనీ ఎలాగోలా వెళ్దామని దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసాల తిరస్కరణ డాటాను పరిశీలిస్తే.. ప్రాంతాల వారీగా వాటిలో అసమానతలు పెరుగుతున్నాయన్న విషయం వెల్లడవుతున్నది. దీనివల్ల అమెరికాలో విద్యావకాశాలు యోగ్యత, ప్రతిభ కంటే భౌగోళిక పరిస్థితుల వల్లే ఎక్కువగా ప్రభావితమవుతున్నాయా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.అమెరికా విద్యావకాశాల విషయంలో ప్రాంతీయఅంతరం పెరుగుతున్నదని ఒక నివేదిక వెల్లడించింది. భారత దేశం సహా పాకిస్థాన్, నేపాల్, ఫిలిప్పీన్స్, కెన్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, అర్జెంటీనా లాంటి గ్లోబల్ సౌత్ దేశాల నుంచి వచ్చే విద్యార్థి వీసా దరఖాస్తుదారులు, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే వారితో పోలిస్తే అధిక తిరస్కరణను ఎదుర్కొంటున్నారు.భారత స్టూడెంట్ల వీసా తిరస్కరణ ఇలా2023- 36%, 2024-53%, 2025-61% 2025 ఫిబ్రవరి నాటికి అమెరికాలో 3,78,787 మంది మన విద్యార్థులు ఉండగా, 2026 ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 3,52,644కు తగ్గిపోయింది.మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి. విదేశీ విద్య కోసం భారీ రిస్క్ తీసుకోవడం కంటే.. ముందుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవడానికే కొత్త తరం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

# గాంధీయిజమే ప్రపంచానికి మార్గదర్శకం



మొదటి పేజీ తరువాయి

గాంధీజీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే భావజాలాన్ని సమర్థించే ధోరణులు దేశంలో కనిపించడం బాధాకరమని అన్నారు.

గాంధీని విమర్శిస్తూ, గాడ్సే విధానాలే సరైనవని మాట్లాడే సంస్కృతిని దేశభక్తులెవరూ అంగీకరించరాదన్నారు.

గాంధీ ఆలోచనలకు వ్యతిరేకంగా గాడ్సే భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలను ప్రజలు వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు.

గాంధీ ఉద్యమాన్ని మరచి చరిత్రను వక్రీకరిస్తున్నారు

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ నాయకత్వం, సత్యాగ్రహం, అహింసా సిద్ధాంతాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గాంధీతో కలిసి నడవని, ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధం లేని కొందరు నేడు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం భారతీయ జనతా పార్టీ నాయకులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. దక్షిణాఫ్రికాలో ఎదురైన అవమానం గాంధీజీ జీవితంలో కీలక మలుపుగా మారిందని చెప్పారు. పీటర్‌మారిట్జ్‌బర్గ్ రైల్వే స్టేషన్‌లో ఫస్ట్‌క్లాస్ టికెట్ ఉన్నప్పటికీ జాతి వివక్ష కారణంగా రైలు నుంచి బయటకు నెట్టివేయడం ఆయనలో ప్రజల కోసం పోరాడాలనే సంకల్పాన్ని మరింత బలపరిచిందన్నారు. అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి రైతులు, పేదలు, అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకుని సత్యాగ్రహ ఉద్యమాలకు నాయకత్వం వహించారని వివరించారు. చంపారన్ సత్యాగ్రహం నుంచి దండి సత్యాగ్రహం వరకు గాంధీజీ సామాన్య ప్రజల సమస్యలను ఉద్యమాలకు కేంద్రంగా మార్చారని అన్నారు. గుప్పెడు ఉప్పుతోనూ, చిన్న నూలుపోగుతోనూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి సవాల్ విసిరిన మహాత్ముడు ప్రజల శక్తిని ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వం.. ప్రజా పాలన

గాంధీజీ ఆలోచనల స్ఫూర్తితోనే ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అనుగుణంగా ప్రభుత్వ విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు, విద్య, సామాజిక గౌరవం కల్పించడమే ప్రజా పాలన లక్ష్యమన్నారు. ఈ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల' ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కులం, మతం, వర్గం అనే భేదాలు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులు కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 100కు పైగా పాఠశాలలను నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఒక్కో పాఠశాలకు సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దాదాపు రూ.200 కోట్ల చొప్పున ఖర్చు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వివిధ సామాజిక వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం ద్వారా సమానత్వం, సామాజిక ఐక్యతకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.

గాంధీ ఆలోచనలే సామాజిక సమానత్వానికి పునాది

స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే గాంధీజీ సామాజిక అసమానతలు, అంటరానితనానికి వ్యతిరేకంగా కూడా ఉద్యమించారని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ఆయన కృషి చేశారని తెలిపారు. హిందూ--ముస్లిం ఐక్యతను బలోపేతం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని విస్తృత ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దారని చెప్పారు. గాంధీ, నెహ్రూ తదితర జాతీయ నాయకులు వేసిన పునాదుల వల్లే స్వతంత్ర భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ, హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం వంటి రంగాల్లో పురోగతి సాధ్యమైందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు గాంధీ వేషధారణలో ఉన్న చిన్నారులు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, గడ్డం వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాంధీభవన్లో.....

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నాంపల్లిలోని గాంధీభవన్ లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

గాంధీభవన్ ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, గడ్డం వివేకానంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహదూర్ శాస్త్రి ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం: గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా

## - రహింపూర్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గవర్నర్



హైదరాబాద్, అక్టోబరు 2, 2026: మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ఘన నివాళులర్పించారు. హైదరాబాద్ రహింపూర్‌లోని లాల్ బహదూర్ ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. లాల్ బహదూర్ శాస్త్రి జీవితం నిరాడంబరత, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తి, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచిందన్నారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ సాధారణ జీవన విధానాన్ని కొనసాగిస్తూ, ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన శాస్త్రి ఆదర్శాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రజా జీవితంలో నైతిక విలువలకు, నిజాయితీకి శాస్త్రి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని గవర్నర్ అన్నారు. దేశ ప్రయోజనాలను వ్యక్తిగత ప్రయోజనాల కంటే ముందుగా ఉంచిన ఆయన నాయకత్వం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు.

# సీమ రూపురేఖలు మార్చబోతున్నగ్లోబల్ హార్టికల్చర్ హబ్

**రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే హబ్ లక్ష్యం**
**యువగళంలో రైతుల కష్టాలు చూశాకే హార్టికల్చర్ హబ్ ఆలోచన**
**ఇతర రాష్ట్రాలకు కాదు...ఇతర దేశాలకు కావాల్సిన వెరైటీలు పండిద్దాం**
**రాయలసీమ రైతు సత్తా ప్రపంచానికి తెలిసేలా చేద్దాం**
**హార్టికల్చర్ హబ్ - ఐఎస్ఎ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్**

మదనపల్లె: హైదరాబాద్ లో ఐఎస్ బి తరహా మ్యాజిక్ ఇప్పుడు రాయలసీమలో జరగబోతుంది. ఇక్కడకు రాబోయే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (ఉఊఊ) - ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఎుం) వ్యవసాయరంగ రూపురేఖలు మార్చబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విత్తనం దగ్గర నుండి, ఉత్పాదకత, కోల్డ్ స్టోరేజ్, ప్యాకేజింగ్, యాంత్రీకరణ, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ వరకు ఇక్కడ రీసెర్చ్ జరుగుతుంది. ఇక్కడ పండించిన పండ్ల ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడే మన రైతులకు లాభం వస్తుంది.

హార్టికల్చర్ హబ్ లక్ష్యం రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే.

మనం కేవలం ఇతర రాష్ట్రాలకు కావాల్సిన వెరైటీలే కాకుండా ఇతర దేశాలకు అవసరమైన రకాల పంటలు కూడా పండించాలి. అందుకు అనుగుణంగా మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, పుచ్చకాయ, నిమ్మ, స్వీట్ ఆరెంజ్, అవకాడో, ఆపిల్, బెర్రీస్ వంటి ప్రతి వెరైటీకి సంబంధించి రీసెర్చ్ జరగాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.పోరాటాల పుట్టినిల్లు మదనపల్లెత్యాగానికి, పోరాటానికి పుట్టినిల్లు మదనపల్లె. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గాంధీజీ మదనపల్లెకు వచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే అత్యధిక విరాళాలు ఇచ్చింది మదనపల్లె ప్రజలు. బ్రిటిష్ వారి అరాచకానికి వ్యతిరేకంగా పోరాడి లాఠీ దెబ్బలు తిన్నది బీటీ కాలేజీ విద్యార్థులు. రవీంద్రనాథ్ ఠాగూర్ గారు రాసిన జన గణ మన గేయాన్ని బెంగాలీ నుండి ఇంగ్లీషులోకి అనువదించింది బీటీ కాలేజీలోనే. జన గణ మనకు ట్యూన్ కట్టింది కూడా మన బీటీ కాలేజీలోనే. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న పుణ్యభూమి మదనపల్లె.రైతుల తరపున పోరాడిన గాంధీజీఅక్టోబర్ 2 గాంధీజీ పుట్టిన రోజు. మనకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ ఇచ్చిన గొప్ప వ్యక్తికి నివాళులు అర్పిద్దాం. గాంధీజీ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాల గురించే మనం ఎక్కువ మాట్లాడతాం. కానీ ఆయన రైతుల కోసం చేసిన పోరాటాల గురించి మనం మాట్లాడం. చంపారన్ సత్యాగ్రహం, ఖేడా సత్యాగ్రహం, స్వదేశీ ఉద్యమం, గ్రామ స్వరాజ్యం. రైతుల తరపున అనేక పోరాటాలు చేసింది గాంధీజీ. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మింది గాంధీజీ.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎలా బతకాలో ప్రజలకు నేర్పింది గాంధీజీ.

యువగళంలోనే మిషన్ రాయలసీమ ఆలోచన!

నేను యువగళం పాదయాత్ర ప్రారంభించిన గడ్డ రాయలసీమ గడ్డ. ఆనాడు గొడ్డలి పార్టీ వాళ్లు నా మైక్ లాక్కున్నారు, నా స్టూల్ లాక్కున్నారు, సోడా బాటిళ్లు, రాళ్లు, గుడ్లతో దాడి చేశారు. అయినా రాయలసీమలో 124 రోజులు, 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 1,587 కి.మీ పాదయాత్ర చేశానంటే దానికి కారణం సీమ ప్రజలు నా పై చూపించిన ప్రేమ, అభిమానం. ప్రతి రోజూ రైతుల్ని కలిశాను, వాళ్లు పడుతున్న కష్టాలు నేరుగా చూశాను. మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, పుచ్చకాయ, నిమ్మ, అవకాడో పండిస్తున్న అనేక మంది రైతులతో మాట్లాడాను. వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాను. యువగళం పాదయాత్ర 119వ రోజు 2023 జూన్ 7న కడపలో మిషన్ రాయలసీమ ప్రకటించాను.

# ప్రభుత్వ ధాన్యం స్వాహా ఐదుగురిపై కేసు, రిమాండ్ కు తరలింపు..

## తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ తొర్రూరు అక్టోబర్ 02 (ప్రజాబలం):** 2.47 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని స్వాహా చేసినందుకు ఐదుగురు



వ్యక్తులు శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లు ప్రొప్రైటర్ బొల్లం వెంకన్నతో పాటు బొల్లం కొమురెల్లి, మహంకాళి రమేష్, తాటికొండ వెంకన్న, ఎక్కటి కృష్ణారెడ్డిలపై కేసు నమోదు చేసి రిమాండ్ క్నీ తరలించడం జరిగిందని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ తొర్రూరు మండలం మటేడు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యం నిల్వలపై విజిలెన్స్, సివిల్ సప్లయ్స్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన భౌతిక తనిఖీలలో 2022–23 సం.కి సంబంధించిన రికార్డుల ప్రకారం మిల్లులో ఉండాల్సిన 1,011.880 మెట్రిక్ టన్నుల రూ.2,47,09,098/ విలువ గల ప్రభుత్వ ధాన్యం లేదని తేలడంతో టీజీఎస్సీఎస్సీఎల్ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు పైన తెలిపిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగానికి సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్, తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగానే కొనసాగించాలి.

## 200 రోజులు పని దినాలు పెంచి.. రోజు కూలి 800 లుగా కేటాయించాలి.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/తొర్రూరు అక్టోబర్ 02 (ప్రజాబలం):** విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని



వందరోజుల పని దినాలను రెండు వందల రోజులకు పెంచి.. 800 వేతనం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అక్టోబర్ 2 తొర్రూర్ మండలంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఎండి యాకూబ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ఉపాధ్యాయ 2005 చట్టాన్ని రద్దుచేసి రాంజీ పథకాన్ని తీసుకురావడం వ్యవసాయ కార్మికులకు తీరని ద్రోహం బిజెపి ప్రభుత్వం చేసిందని అన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించి 200 రోజులు పని దినాలను కల్పించాలని.. కనీస వేతన ప్రకారం 8 వందల రూపాయలు ఇవ్వాలని... మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కార్మికులకు 12000 ఇవ్వాలని.. అంబేద్కర్ అభయ హస్తం దళిత గిరిజనులకు 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని సంఘాలను కూలీలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

# విద్యార్థులకు క్రీడా వస్తువుల వితరణ

## క్రీడలతో శారీరక, మానసిక ఉత్సాహం పెంపొందుతుంది: బొంతు సుమలత వేణు



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 2:** సత్తుపల్లి పట్టణంలోని అంబేద్కర్నగర్లో ఉన్న బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు క్రీడా వస్తువులను మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత వేణు అందజేశారు.

ఇటీవల రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాస్టల్ను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు క్రీడా వస్తువులు అవసరమని కోరారు. విద్యార్థుల కోరిక మేరకు గాంధీ జయంతి సందర్భంగా క్యారమ్ బోర్డు, వాలీబాల్, నెట్ను అందించారు.

ఈ సందర్భంగా బొంతు సుమలత వేణు మాట్లాడుతూ.. విద్యతో పాటు విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉండేందుకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు.

క్రీడా వస్తువులు అందజేసినందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్తో పాటు ప్రభుత్వానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బొంతు వేణు, 16వ వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీను, మల్లెల్లి అనిల్, దాట్ల రాము, జొన్నలగడ్డ రాజు, వంగల వంశీ, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లకు ఎస్కార్ట్ పెట్టాలి ఈ చర్యలు దేశమంతా అమలు కావాలి

## సీఎం కాన్వాయ్ కోసం ఆపిన అంబులెన్స్ నలుగురు పోలీసుల సస్పెన్షన్

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అధికారికాన్వాయ్‌కు ఇచ్చే ప్రాధాన్యత కంటే ఒక ప్రాణాన్ని కాపాడటమే ప్రభుత్వ యంత్రాంగానికి మొదటి బాధ్యత కావాలి, రోడ్డు మీద అత్యవసర పరిస్థితిలో దూసుకెళు_న్న అంబులెన్స్‌కు ఎక్కడా అడ్డంకి ఉండకూడదు,అస్సాంలోని సిల్చార్‌లో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కాన్వాయ్ వెళ్లేందుకు అంబులెన్స్‌ను పోలీసులు నిలిపివేసిన ఘటన దీనిపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు తెరతీసింది,ఘటనపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసి, రోగి కుటుంబానికి క్షమాపణలు చెప్పడంతో పాటు విచారణకు ఆదేశించారు, ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు కానిస్టేబుళ్లను,సస్పెండ్ చేశారు, అత్యవసర వాహనాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ఇది కేవలం నలుగురు పోలీసులపై చర్య తీసుకోవడంతో ముగిసే విషయం కాదు, దేశవ్యాప్తంగా ఒక స్పష్టమైన వ్యవస్థ రావాలి,అంబులెన్స్‌కు ప్రత్యేక ఎస్కార్ట్ ఎందుకు ఉండకూడదు ముఖ్యమంత్రి,గవర్నర్,ఇతరప్రముఖుల, కాన్వాయ్‌లకు పోలీస్ ఎస్కార్ట్, రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు ఉంటాయి,మరి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని తీసుకెళ్తున్న అంబులెన్స్‌కు ఎందుకు అదే స్థాయి ప్రాధాన్యత ఇ వ్వ క ూ డ ద ు ? ( ప్ ్ తి



అంబులెన్స్‌కుఅవసరమైనప్పుడు ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో గ్రీన్ కారిడార్ లేదా ఎస్కార్ట్ సదుపాయం కల్పించే విధానం ఉండాలి, ముఖ్యంగా నగరాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్, రద్దీ ప్రాంతాలు, వీఐపీ కాన్వాయ్‌ల మార్గాల్లో అంబులెన్స్‌కు ముందస్తు ప్రాధాన్యత కల్పించాలి,

వీఐపీ కాన్వాయ్ కొన్ని నిమిషాలు ఆలస్యమైతే కార్యక్రమం ఆలస్యం కావచ్చు,అంబులెన్స్ కొన్ని నిమిషాలు ఆలస్యమైతే ఒక ప్రాణం పోవచ్చు,ఈ తేడాను ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికీ మర్చిపోకూడదు.

“దేశవ్యాప్తంగా ఒకే నిబంధన అవసరం “అంబులెన్స్‌ను ఆపడం, దారి ఇవ్వకుండా చేయడం లేదా వీఐపీ రాకపోకల కోసం దాని ప్రయాణానికి ఆటంకం కలిగించడం వంటి ఎ , ు ట న ల క ు స్పష్టమైన బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి,అదే సమయంలో అంబులెన్స్ డ్రైవర్లు, ఆసుపత్రులు, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం కోసం ఆధునిక సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రాణానికిప్రాధాన్యత, పదవికి కాదు,సీఎం కాన్వాయ్ కోసం అంబులెన్స్‌ను ఆపిన ఘటనలో తీసుకున్న చర్య ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా విధానంగా మారాలి,అంబులెన్స్‌కు దారి ఇవ్వడం దయ కాదు,అది మనిషి ప్రాణంపై ప్రభుత్వానికి ఉన్నబాధ్యత.చెప్పాల్సిది చాలా ఉందిచూడాల్సింది మిగిలే ఉంది...

# జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్రం ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డుల సమస్యను పరిష్కరించాలి :

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి డిమాండ్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం అక్టోబర్ 2:** జాతీయ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, ఆ కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త మీడియా చట్టాన్ని తీసుకొచ్చి జర్నలిస్టులు, మీడియా సంస్థల సమస్యలు పరిష్కరించాని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి పేర్కొన్నారు.



ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( IJU) పిలుపుమేరకు అక్టోబర్ 2న జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో

ఈసీఐఎల్ చౌరస్తాలో జర్నలిస్టులు ర్యాలీ చేపట్టిన అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. టీయుడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు టి మల్కయ్య లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి




నాలుగో స్థంభంగా పనిచేస్తున్న

జర్నలిస్టులు మరియు మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. అందుకోసం కేంద్రం మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన చట్టం రూపొందించేందుకు తగు సిఫార్సుల కోసం జాతీయ స్థాయిలో మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

1955 మరియు 1958 సంవత్సరాల చట్టాల ద్వారా గతంలో జర్నలిస్టులకు కల్పించబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేయాలి కోరారు. టి యు డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరి మూడు సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల, ఆరోగ్య భద్రత కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కాప్రా ప్రెస్ క్లబ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్, షామీర్పేట ప్రెస్ క్లబ్, కీసర ప్రెస్ క్లబ్, ఘట్కేసర్ ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్లర్, అల్వాల్ ప్రెస్ క్లబ్ ల ప్రతినిధులు, జవహర్ నగర్, మల్కాజిగిరి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరసనకు మద్దతు పలికి ర్యాలీలో పాల్గొన్న వారిలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) నాయకులు కే ధర్మేంద్ర, టి సత్యప్రసాద్ లు ఉన్నారు.

# జనసేన వైపు వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు

విజయవాడ, అక్టోబరు 2,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు క్యూ కడుతున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో పాటు, ఏపీ సర్కార్‌లో ఉప ముఖ్యమంత్రిగా ఆయన పెంచుకున్న రాజకీయ గ్రాఫ్ ఈ చేరికలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి నాయకులు వరుసగా వచ్చి చేరుతుండటం వల్ల జనసేనకు రాజకీయంగా కొత్త ఊపు, ఒక బలమైన పొలిటికల్ మూమెంటం లభిస్తోంది. అయితే, ఈ చేరికలు పార్టీని నిజంగా ఒక ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిగా మారుస్తాయా? లేక కేవలం తాత్కాలిక హడావుడికే పరిమితమవుతాయా ? ఏ రాజకీయ పార్టీకైనా నాయకులు, కేడర్ వరుసగా రావడం అనేది ప్రజాక్షేత్రంలో సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. వైఎస్సార్‌సీపీ నుంచి నేతలు జనసేనలోకి రావడం ద్వారా రాష్ట్రంలో భవిష్యత్తు జనసేనదే అన్న అభిప్రాయం ప్రజల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ బలపడుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను పెంచడానికి, ద్వితీయ శ్రేణి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఉపయోగపడుతుంది. ఈ చేరికల వల్ల రాజకీయ మూమెంటం వచ్చినప్పటికీ, జనసేన ప్రస్తుతం టిడిపి-జనసేన-బీజేపీ అధికార కూటమి లో భాగంగా ఉంది. ఒక పార్టీ అధికార కూటమిలో ఉంటూ సొంతంగా ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని, స్వతంత్ర ప్రత్యామ్నాయ శక్తిని ఆక్రమించడం సాధ్యం కాదు. ప్రభుత్వం సాధించే విజయాల్లో భాగస్వామ్యంతో పాటు, ప్రభుత్వ వ్యతిరేకత వస్తే దాని ప్రభావం కూడా జనసేనపై పడుతుంది. అందువల్ల ఎంతమంది నాయకులు చేరినా, కూటమి పరిధిలోనే పవన్ కళ్యాణ్ రాజకీయం చేయాల్సి ఉంటుంది.ఎంతమంది వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు , దిగ్గజ నాయకులు జనసేన కండువా కప్పుకున్నా, ఎన్నికల సమయానికి వచ్చేసరికి పొత్తుల ధర్మం ప్రధాన అడ్డంకిగా మారుతుంది. కూటమి ఒప్పందం ప్రకారం జనసేనకు పరిమిత సంఖ్యలోనే స్థానాలు దక్కే అవకాశం ఉంటుంది. దాంతో, కొత్తగా చేరిన సీనియర్ నేతలందరికీ టికెట్లు కేటాయించడం పవన్ కళ్యాణ్‌కు కత్తిమీద సాములా మారుతుంది. టికెట్లు దక్కని నాయకులు మళ్లీ అసంతృప్తికి గురై పార్టీ మారే లేదా తిరుగుబాటు చేసే ప్రమాదం కూడా ఉంది. జనసేనలో ఈ చేరికలు పూర్తి స్థాయిలో ఉపయోగపడాలంటే, ఆ పార్టీ భవిష్యత్తులో కూటమి నుంచి బయటకు వచ్చి ఒంటరిగా పోటీ చేసే పరిస్థితి కి ఎదగాలి. కూటమికి అతీతంగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి పీఠం లక్ష్యంగా జనసేన ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా మారినప్పుడే ఈ నేతల చేరికలు నిజమైన సీట్లుగా, ఓట్లుగా మారతాయి. లేకపోతే, టీడీపీ కేటాయించే కొన్ని సీట్లతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది.మరో కీలకమైన అంశం ఏంటంటే.. మొదటి నుంచీ పవన్ కళ్యాణ్ వెంట ఉండి, పార్టీ కోసం కష్టపడిన జనసైనికులు , సిద్ధాంతపరమైన కార్యకర్తలు ఉన్నారు. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ నుంచి వస్తున్న నాయకులు ఎక్కువ భాగం అధికారంలో ఉండగా ప్రయోజనాలు పొందినవారే. అకస్మాత్తుగా పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులకు ప్రాధాన్యత ఇస్తే, పాత కేడర్‌లో అసంతృప్తి రగిలే అవకాశం ఉంది. ఈ పాత-కొత్త నేతల మధ్య సమన్వయం కుదర్చడం జనసేన అధిష్ఠానానికి పెద్ద పరీక్షగా మారనుంది వైఎస్సార్‌సీపీ నుంచి జనసేనలోకి వరుస చేరికలు పార్టీ వృద్ధికి మంచి సంకేతమే అయినా, అది కేవలం పొలిటికల్ మూమెంటం వరకే పరిమితమవుతుంది. పవన్ కళ్యాణ్ తన పొత్తుల వ్యూహాన్ని, భవిష్యత్ రాజకీయ ప్రణాళికను స్పష్టంగా రూ పొందించుకుంటే తప్ప, ఈ నాయకుల బలం సీట్ల రూపంలోకి మారడం కష్టం. కూటమి పరిమితులను దాటుకొని జనసేన తన సొంత జెండాపై ఏ మేర అధికారాన్ని డిమాండ్ చేయగలదనే దానిపైనే ఈ చేరికల అసలు ఫలితం ఆధారపడి ఉంటుంది.

# గ్రేటర్ ఎన్నికలపై ఆచితూచి అడుగులు

హైదరాబాద్, అక్టోబరు 2, ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ ఉపఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభం కాగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్‌తో పాటు విస్తృతమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా స్థానిక సమరానికి ఎందుకు ముహూర్తం ఖరారు కావడం లేదనేది ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. జీహెచ్ఎంసీ పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల వైపు వేగంగా అడుగులు వేయకపోవడం వెనుక పలు రాజకీయ, పరిపాలనాత్మక కారణాలు ఉన్నాయి.గ్రేటర్ పాలనను మరింత వేగవంతం చేసేందుకు జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరిగా విభజించారు. ఈ విభజన తదుపరి పునర్విభజన , వార్డుల సంఖ్య పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో నడుస్తున్న వివాదాలు ప్రభుత్వం ముందుకు రాకుండా అడ్డంకిగా మారాయి. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఎలాగూ తప్పదు కాబట్టి, అదే ఊపులో గ్రేటర్ ఎన్నికలను కూడా నిర్వహించి ముగించేస్తే ఒక పని అయిపోతుందనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. నిజానికి గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. ఈ వరుస విజయాలు అధికార పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయినప్పటికీ గ్రేటర్ కార్పొరేషన్ స్థానిక పోరు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎందుకు సందేహిస్తోంది? మొదటిది, అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఉపఎన్నికల సరళి వేరు, మున్సిపల్ వార్డు స్థాయి ఎన్నికల సరళి వేరు. కార్పొరేటర్ల స్థాయి పోరులో స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మూసీ పునరుజ్జీవన పథకం వల్ల ప్రభావితమైన నిర్వాసితుల అసంతృప్తి నేరుగా ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కొన్ని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గ్రేటర్ పరిధిలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల్లో కొంత కలకలం రేపాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా గ్రేటర్ ఎన్నికలకు వెళ్తే అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు కలిసివస్తుందేమోననే భయం కాంగ్రెస్ స్థానిక నేతల్లో ఉందనే ప్రచారం ఉంది.రెండవది, కాంగ్రెస్‌కు హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న బలమైన కేడర్ కొరత. గతంలో ఎంఐఎమ్, బీఆర్ఎస్‌లకు గ్రేటర్‌లో పక్కా యంత్రాంగం ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కొంతమంది విలీనమైనప్పటికీ, వార్డు స్థాయిలో 300 వార్డుల పరిధిలో సరైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడం కాంగ్రెస్‌కు ఐక్యతాపరంగా పెద్ద సవాలుగా మారనుంది. పార్టీ అంతర్గత విభేదాలు బయటపడితే గ్రేటర్ గెలుపుపై ప్రభావం పడుతుందనే యోచనలో నాయకత్వం ఉంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్‌కు లిట్మస్ టెస్ట్‌గా మారబోతోంది. ఒకవేళ ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ , కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తే, ఆ పొలిటికల్ వేవ్‌ను వాడుకుని తక్షణమే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్పటివరకు న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ అడ్డంకులను క్లియర్ చేసి, వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.రాబోయే 3 నుంచి 4 నెలల్లో ఖైరతాబాద్ ఉపఎన్నికతో పాటు గ్రేటర్ సమరంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాక తప్పదు.

# పేర్ని నానికి దారెటు...

విజయవాడ, అక్టోబరు 2,మచిలీపట్నం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని ప్రదర్శించిన అసహనం, ఆయన చేసిన వ్యాఖ్యలు నానిలో ఆశలు అడుగంటిపోయిన తీరును స్పష్టం చేస్తోంది. గత ఐదేళ్ల పాలనలో సొంత సామాజిక వర్గానికి, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయలేదనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి బలంగా వినిపిస్తూండటంతో ఆయన తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. సమావేశంలో నిలదీతలు ఎదురవడంతో, ఎమ్మెల్యేలకు కులాలు ఏంట్రా? అంటూ ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యలు సొంత పార్టీ వర్గాల్లోనే చర్చకు దారితీశాయి.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సామాజిక సమీకరణాలను బలంగా ఉపయోగించుకున్న నాయకుడే ఇప్పుడు ఎమ్మెల్యేలకు కులాలేంటి అని మాట్లాడాల్సి రావడం వెనుక ఉన్న నైరాశ్యాన్ని చూపిస్తోంది. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మచిలీపట్నంలో కాపు సామాజిక వర్గానికి గానీ, క్షేత్రస్థాయి కార్యకర్తలకు గానీ ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత దక్కలేదనే అసంతృప్తి కేడర్‌లో నెలకొంది. దానికి సమాధానం చెప్పలేక, భావోద్వేగపూరిత వ్యాఖ్యలతో కార్యకర్తల గళాన్ని అణచివేసే ప్రయత్నం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సొంత కేడర్ నుంచి వచ్చిన ప్రశ్నల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్రపై ఆరోపణలు గుప్పించారన్న విమర్శలు వస్తున్నాయి. టీడీపీలో పదవులు అమ్ముకుంటున్నారని, తాను మాత్రం కష్టపడిన వారికే గుర్తింపునిచ్చానని పేర్ని నాని చెప్పుకొచ్చినప్పటికీ, అది ప్రత్యర్థిపై నెపం నెట్టే ప్రయత్నంగానే కనిపిస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. స్థానికంగా టీడీపీ కూటమి బలంగా పుంజుకోవడం, మంత్రిగా కొల్లు రవీంద్ర దూకుడు ప్రదర్శిస్తుండటంతో వైసీపీ నేతలు ఆత్మరక్షణలో పడ్డారనే సంకేతాలు ఈ సమావేశం ద్వారా స్పష్టమయ్యాయి.ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తన కుమారుడు పేర్ని కిట్టు ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోవడం కూడా నానిని మరింత ఇబ్బందికి గురిచేస్తోందనే చర్చ నడుస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడంలో నాయకత్వం విఫలమవుతోందని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో పేర్ని నాని వ్యవహరించిన తీరు భవిష్యత్ రాజకీయాలపై చేతులెత్తేసిన భావనను కలిగిస్తోందని, నియోజకవర్గంలో పట్టు నిలుపుకోవడం వైసీపీకి పెను సవాలుగా మారిన సూచనలు కనిపిస్తున్నాయి.

# గులాబీ కోటలను బద్దలు కొడతారా..

కరీంనగర్, అక్టోబరు 2, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయ కంచుకోటగా భావించే సిరిసిల్ల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన అధికారిక అభివృద్ధి కార్యక్రమాలు, రాజకీయ బహిరంగ సభ మార్పు సంకేతాలు ఇచ్చింది. అధికారంలో ఉన్న పార్టీ నిర్వహించే ఏ సభకైనా యంత్రాంగం, నిధుల అండతో జనాన్ని సమీకరించడం సహజమే అయినప్పటికీ.. సిరిసిల్ల సభకు తరలివచ్చిన జనసందోహంలో ఒక ఆర్గానిక్ ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనిపించింది. బలవంతపు తరలింపులకు, స్వచ్ఛందంగా తరలివచ్చే ప్రజా స్పందనకు మధ్య ఉండే విభజన రేఖ ఈ సభలో స్పష్టంగా రుజువైంది. కేటీఆర్‌కు ఎదురేలేదని భావించిన స్వంత గడ్డపైనే ఇంతటి భారీ స్థాయిలో కాంగ్రెస్ బలప్రదర్శన విజయవంతం కావడం గులాబీ శిబిరాన్ని ఆత్మరక్షణలోకి నెట్టింది.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి సుదీర్ఘంగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్‌పై స్థానికంగా యాంటీ-ఇన్‌కంబెన్సీ నెమ్మదిగా బలపడుతోందన్న సంకేతాలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఉద్యమ సెంటిమెంట్ పూర్తిగా కనుమరుగైపోవడంతో.. ప్రజలు ఇకపై కేవలం భావోద్వేగాల ఆధారంగా కాకుండా, క్షేత్రస్థాయి పాలన, నేత అందుబాటులో ఉండే తీరు, చేనేత-రైతు సంక్షేమ హామీల అమలు ఆధారంగానే తమ రాజకీయ తీర్పులను నిర్ణయించే వాస్తవికతలోకి వచ్చారు. గత పదేళ్లలో ఐటీ హబ్‌లు, హైటెక్ మౌలిక వసతుల పేరిట జరిగిన ప్రచారం క్షేత్రస్థాయి సామాన్యుల జీవితాలను ఎంతవరకు మార్చిందనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ బాధితుల సమస్యలు, నేతన్నల ఆత్మహత్యల నివారణలో గత ప్రభుత్వ వైఫల్యాలు ఇప్పటికీ పచ్చిగానే ఉండటం స్థానిక అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది.ఈ ప్రజా వ్యతిరేకత కేవలం అసెంబ్లీ సభతోనే మొదలుకాలేదు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనే దీనికి స్పష్టమైన సంకేతాలు కనిపించాయి. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కు భారీ మెజారిటీ లభించడం కేటీఆర్ రాజకీయ ఆధిపత్యానికి పడిన మొదటి గట్టి ఎదురుదెబ్బ. బండి సంజయ్‌కు 73 వేల ఓట్లు వస్తే , బీఆర్ఎస్ అభ్యర్థికి 65వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. కేటీఆర్ తన సొంత ఇలాకాలోనే ఆధిక్యాన్ని కాపాడుకోలేకపోయారన్న నిజం.. ఓటర్ల మైండ్‌సెట్ మారిపోయిందనడానికి తిరుగులేని ఆధారంగా నిలిచింది. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఏకపక్ష మద్దతు ఇచ్చిన ఓటర్లు క్రమంగా బీజేపీ వైపు మొగ్గు చూపడం ప్రారంభించగా.. ఇప్పుడు ఆ రాజకీయ శూన్యంలోకి కాంగ్రెస్ వేగంగా చొచ్చుకువెళ్లేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తుగడలు సిరిసిల్ల రాజకీయాలను మునుపటి కేటీఆర్ వర్సెస్ ఇతరులు స్థాయి నుంచి మార్చి, కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ ప్రధాన పోరుగా తీర్చిదిద్దే దిశగా సాగుతున్నాయి. గత లోక్ సభ ఎన్నికల ఫలితాలతో రెండో స్థానానికి వెళ్లిన బీఆర్ఎస్‌ను పూర్తిగా మూడో స్థానానికి పరిమితం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సంక్షేమ పథకాలను రేవంత్ సిరిసిల్లాపై కేంద్రీకరిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, స్థానిక వర్గాలకు భరోసా ఇస్తూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలమైన సంస్థాగత పునాదులను ఏర్పాటు చేస్తోంది. ఈ సభ ద్వారా రేవంత్ రెడ్డి వేసిన తొలి అడుగు భవిష్యత్తులో మరింత దూకుడుగా మారనుందని, కేటీఆర్‌ను ఆయన సొంత గడ్డపైనే రాజకీయంగా కట్టడి చేసేందుకు కాంగ్రెస్ దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు వెళ్తోందని స్పష్టమవుతోంది.

# వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య



భూపాలపల్లి జిల్లాలో దారుణం జరిగింది. ఒక భార్య తన ప్రియుడితో కలిసి పురుగుల మందు కలిపిన మద్యం భర్తకు తాగించి ఆత్మహత్యగా చిత్రీకరించింది. మృతుడి తల్లి ఫిర్యాదుతో హత్య ఉదంతం బయటపడింది

గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన సుమలత అనే మహిళను గొల్లపల్లికి చెందిన పెండల సంపత్(32) పదేళ్ల క్రితం వివాహం చేసుకుని, ఇద్దరు పిల్లలతో అత్తగారింట్లోనే ఉంటూ ప్లంబర్ పనులు చేస్తున్నాడు. బుద్దారం గ్రామంలో ఉండే ఉమ్మల శ్రీకాంత్ అనే వ్యక్తితో సుమలత వివాహేతర సంబంధం పెట్టుకుని, అడ్డుగా ఉన్న భర్తను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుంది. తమకు సహకరిస్తే రూ.లక్ష ఇస్తామని చెప్పి తరుణ్ అనే వ్యక్తి సహకారంతో, ఈ నెల 17వ తేదీన సంపత్ను మద్యం తాగేందుకు శ్రీకాంత్, తరుణ్ పిలిచారు.

ఊరిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో పురుగుల మందు కలిపిన మద్యం తాగించి, సంపత్ మరణించాక మృతదేహాన్ని బైక్పై ఇంటికి తీసుకెళ్లారు. మృతదేహం చుట్టూ పురుగుల మందు చల్లి, తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని సుమలత అందరిని నమ్మించింది.

పోలీసులు సైతం ఆత్మహత్యగా కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం పూర్తి చేసారు. అయితే తన కొడుకుది ముమ్మాటికీ హత్యేనని సంపత్ తల్లి ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీంతో శ్రీకాంత్, సుమలత భయపడి పెద్దల సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్కు తరలించారు.

# కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు అశోక చక్ర !



న్యూఢిల్లీ: ఫ్లైదుబాయ్ పైలట్ స్మిత్ మచ్చర్‌ను అశోక చక్ర అవార్డుతో సత్కరించే ఆలోచనలో భారత ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ వెళ్తున్న విమానాన్ని కోపైలట్ కూల్చేందుకు ప్రయత్నించగా.. ఆ కుట్రను భగ్నం చేసిన భారత పైలట్ స్మిత్ మచ్చర్‌ను అశోక చక్ర అవార్డు వరించే అవకాశాలు ఉన్నాయి. అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించే వారిని అశోక చక్ర అవార్డుతో సన్మానించే విషయం తెలిసిందే. సుమారు 180 మంది ప్రాణాలను కాపాడిన మచ్చర్‌పై ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. భారత ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యహూ కూడా ఆ పైలట్‌ను ఓ హీరోగా కీర్తించారు. గుజరాతీ మూలాలు ఉన్న ఆ పైలట్‌కు ఇప్పటికే గుజరాతీ సర్కారు విశిష్ట గుజరాత్ గిరిమా అవార్డును ప్రకటించింది. అతని ధైర్యసాహసాలను మెచ్చుకున్నది. సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించింది. మచ్చర్ త్వరగా కోలుకోవాలని కాశీ విశ్వనాథ్ ఆలయంలో కూడా పూజలు చేశారు. ఒకవేళ మచ్చర్‌కు అశోక చక్ర ప్రదానం చేస్తే, అప్పుడు ఆ అవార్డును గెలుచుకున్న రెండో ఏవియేషన్ వ్యక్తిగా ఆయన నిలుస్తారు. 1987లో పాన్ ఆమ ఫ్లయిట్ 73లో సీనియర్ ఫ్లయిట్ పర్సర్‌గా చేసిన నీరజ్ భానోత్‌కు గతంలో అశోక చక్ర ఇచ్చారు. హైజాక్ అయిన ఫ్లయిట్‌లోని ప్రయాణికుల్ని రక్షించిన ఆయన తన ప్రాణాలను త్యాగం చేశారు. ప్రస్తుతం మచ్చర్ కూడా తెగువ చూపించినట్లు ప్రశంసలు కురుస్తున్నాయి.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ పోలీస్ బందోబస్తు

న్యూఢిల్లీ ఢి?ల్లీలోని జంతర్ మంతర్ దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. సీఈసీ వ్యవహార శైలికి వ్యతిరేకంగా, జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద సెక్షన్ 163 ఃఔా అమలు చేస్తూ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా శాంతియుతంగా నిరసన చేపట్టి తీరుతామని సీజేపి నేతలు తేల్చి చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో పదకొండు మెట్రో స్టేషన్లను మూసివేసారు. ముంబైలో సీజేపీ అధినేత అభిజత్ డిప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి రైతుల ధర్నా.

సంగారెడ్డి విద్యుత్ సమస్యపై రైతులు ఆందోళన కు దిగుతున్నారు. పుల్కల్ మండలం కోడూరు సబ్‌స్టేషన్ను ముట్టడించారు. కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన. వచ్చిన కరెంట్ కూడా లో-వోల్టేజ్తో ఉండటంతో మోటార్లు కాలిపోతున్నాయని మండిపడుతున్నారు.

# తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

**ఆర్టీసీ--మెట్రో ఉమ్మడి పాస్, MeeTicketµ యాప్ ప్రారంభం**

**12 సంవత్సరాల తర్వాత ఆటో రిక్షా చార్జీల సవరణ చేస్తూ జీవో విడుదల**

**మంత్రులకు డబ్బులు ఇచ్చి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ లు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**కామన్ పాస్ ద్వారా రేపు బేగంపేట నుండి మెట్రోలో అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు**






హైదరాబాద్ అక్టోబర్2:తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, సమగ్రంగా, ప్రయాణికులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. తెలంగాణ ప్రభుత్వం, TGSRTC, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (HMRL) సంయుక్తంగా ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్, 'వీవమఉఎిఎవ్' మొబైల్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి.

హైదరాబాద్ ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కామన్ పాస్, MeeTicket యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్‌లను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఒకే పాస్‌తో ఆర్టీసీ –మెట్రో ప్రయాణం**

హైదరాబాద్‌లో ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లను వినియోగిస్తున్న నేపథ్యంలో రెండు ప్రజా రవాణా వ్యవస్థలను అనుసంధానం చేస్తూ కామన్ పాస్‌ను ప్రవేశపెట్టారు.

ఈ పాస్‌తో ORR పరిధిలో నడిచే TGSRTC సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. కామన్ పాస్‌లు అన్ని మెట్రో స్టేషన్లలో అందుబాటులో ఉంటాయి. మొదటిసారి కార్డు తీసుకునేటప్పుడు రూ.100 డిపాజిట్ చెల్లించాలి. కార్డును తిరిగి అప్పగించినప్పుడు ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు.

కామన్ పాస్ ధరలు:

- రోజువారీ పాస్ – రూ.400
  - మెట్రో – రూ.300
  - ఆర్టీసీ – రూ.100
- నెలవారీ పాస్ – రూ.8,500
  - మెట్రో – రూ.7,000
  - ఆర్టీసీ – రూ.1,500

ఈ కామన్ పాస్ ద్వారా మెట్రో స్టేషన్ల నుంచి నివాస, వాణిజ్య ప్రాంతాలకు లాస్ట్ మైల్ కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ప్రజా రవాణా వినియోగం పెరగడం ద్వారా ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.

**MeeTicket యాప్‌తో డిజిటల్ ప్రయాణం**

సిటీ బస్సు ప్రయాణికుల కోసం TGSRTC »MeeTicketµ మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

- మొబైల్‌లోనే బస్ టికెట్లు కొనుగోలు చేయవచ్చు
- బోర్డింగ్ పాయింట్, గమ్యస్థానాన్ని ఎంచుకోవచ్చు
- ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయవచ్చు
- డైనమిక్ QR కోడ్‌తో డిజిటల్ టికెట్ పొందవచ్చు
- రోజువారీ, వారపు, నెలవారీ పాస్‌లను పొందవచ్చు.

దీంతో కాగితపు టికెట్ల అవసరం తగ్గడంతో పాటు నగదు, చిల్లర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రయాణికుల సమయం కూడా ఆదా అవుతుంది.

**రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్**

రోజువారీ ప్రయాణికుల సౌకర్యార్థం రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్ను ప్రారంభించారు. MeeTicket యాప్ ద్వారా ఈ పాస్‌ను కొనుగోలు చేసుకోవచ్చు. డైనమిక్⁼ు= కోడ్‌తో కూడిన పాస్‌ను బస్సులో సులభంగా వినియోగించుకోవచ్చు. పాస్ గడువు పూర్తయిన తర్వాత యాప్ ద్వారానే రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించారు.

**మంత్రులతో కలిసి కామన్ పాస్ ప్రయాణం**

కామన్ పాస్ విధానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా రాష్ట్ర మంత్రుల కోసం వన్‌డే కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు. రేపు ఉదయం 10 గంటలకు బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించి, అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**ఆటో రిక్షా చార్జీల సవరణ**

ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా కీలక భాగస్వామిగా గుర్తిస్తూ ప్రభుత్వం 12 సంవత్సరాల తర్వాత ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటో రిక్షా చార్జీలను సవరించింది. గతంలో 14.02.2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.20 ప్రకారం అమల్లో ఉన్న చార్జీలను తాజాగా సవరించారు.

సవరించిన ఆటో చార్జీలు:

- మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస చార్జీ: రూ.30
- ప్రతి తదుపరి కిలోమీటర్‌కు: రూ.14
- నిరీక్షణ చార్జీ: నిమిషానికి రూ.0.75
- అర్హత కలిగిన సామాను ప్యాకేజీ చార్జీ: రూ.0.50
- గరిష్ఠ సామాను పరిమితి: 100 కిలోలు
- రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీకి 1.5 రెట్లు

ఆటో డ్రైవర్ల జీవనోపాధి, పెరిగిన నిర్వహణ వ్యయాలు, ప్రయాణికుల ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ ఈ చార్జీల సవరణ చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు**

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు.

ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

**ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

ఆర్టీసీకి ప్రస్తుతం నెలకు రూ.300 కోట్లు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అదనంగా మరో రూ.50 కోట్లు కలిపి నెలకు మొత్తం రూ.350 కోట్లు విడుదల చేసి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం ద్వారా ఆర్టీసీపై పెరిగిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గుతాయని తెలిపారు.

**ఫస్ట్ మైల్ – లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి**

ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవలను సమన్వయం చేస్తూ ప్రజలకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఫస్ట్ మైల్ – లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తూ సమగ్ర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**విజన్--2047లో ప్రజా రవాణాకు ప్రాధాన్యత**

విజన్--2047ను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ తరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని తెలిపారు.

**హైదరాబాద్ అభివృద్ధికి రూ.52 వేల కోట్ల పనులు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ప్రజాపాలనలో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.52 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, తాగునీటి వసతులు తదితర రంగాల్లో భారీగా పనులు చేపడుతున్నామని చెప్పారు.

HMDA పరిధిలో రూ.35 వేల కోట్లతో రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల వంటి మౌలిక వసతుల పనులు చేపట్టామని, GHMC, వాటర్ వర్క్స్, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు తదితర అభివృద్ధి పనులతో కలిపి నగరంలో మొత్తం రూ.52 వేల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.




**మెట్రో విస్తరణకు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2**

హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచేందుకు మెట్రో రైల్‌ను 122 కిలోమీటర్ల మేర విస్తరించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

ఓల్డ్ సిటీ, ఎయిర్‌పోర్టు, పటాన్‌చెరు, హయత్‌నగర్ ప్రాంతాలకు మెట్రో కనెక్టివిటీ కల్పించేందుకు సుమారు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2 ప్రాజెక్టును చేపట్టనున్నట్లు చెప్పారు.

**RRR - ORR అనుసంధానానికి రేడియల్ రోడ్లు**

హైదరాబాద్ అభివృద్ధిని నగర పరిధి దాటి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 362 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు (RRR) ప్రాజెక్టును చేపట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. ORR--RRRలను అనుసంధానం చేస్తూ 21 రేడియల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే 10 రోడ్ల అలైన్‌మెంట్‌కు అనుమతులు ఇచ్చామని, రెండు రోడ్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. హైదరాబాద్ నగరానికి కీలకమైన మూసీ నది పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని భట్టి విక్రమార్క తెలిపారు. సుమారు 55--56 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీని ప్రక్షాళన చేసి నగరానికి మెరుగైన పర్యావరణ వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇప్పటికే 550 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయని, భవిష్యత్‌లో మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లు డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునేందుకు రెట్రోఫిట్టింగ్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ అభివృద్ధి**

హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్‌లో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**ప్రజా రవాణాలో కొత్త అధ్యాయానికి శ్రీకారం**

ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్, వీవమఉఎిఎవ్ యాప్, డిజిటల్ బస్ పాస్‌లతో తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థలో డిజిటల్ మార్పులకు శ్రీకారం చుట్టామని ప్రభుత్వం పేర్కొంది.

ప్రజలకు మెరుగైన రవాణా రవాణా రంగ కార్మికులకు మెరుగైన సంక్షేమం అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు పట్నం మహేందర్ రెడ్డి, అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ం+ూ=ుజ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ మెట్రో ప్రభుత్వ సలహాదారు చీమా రెడ్డి, GHMC కమిషనర్ ఆర్వీ కర్ణన్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

గాంధీ జయంతిని పురస్కరించుకుని జీహెచ్‌ఎంసీ కమిషనర్ పిలుపుమేరకు గోషామహల్ సర్కిల్ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో శానిటేషన్, పారిశుద్ధ కార్మికులు , ఎంటమాలజీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గోషామహల్ అసిస్టెంట్ మెడికల్ ఉ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నేహా ఆధ్వర్యంలో సిబ్బందికి ఫిజికల్ టెస్టులతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ హెల్త్ క్యాంపులో పలువురు ఉద్యోగులతో పాటు స్థానిక ప్రజలు కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కురవి మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కురవి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి, సమానత్వం వంటి విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అవిరే మోహన్ రావు, బానోత్ తుకారాం నాయక్, మండల కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు దడిగల శరత్, కురవి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దైద భద్రయ్య, దడిగల వీరేందర్, జిల్లా యూత్ నాయకులు గార్లపాటి భరద్వాజ్, కురవి బీఎల్ఏ నాగరాజ్, రేకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు లాలా నాయక్, కురవి మండల నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్, మిరియాల లచ్చయ్య, తరాల నాగరాజ్, బత్తిని వీరభద్రం, కర్నాటి నాగన్న తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతియుత పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయం: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



మహాత్మాగాంధీ అనుసరించిన ప్రజాస్వామిక శాంతియుత పోరాట కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనకు స్ఫూర్తిగా నిలిచిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. ప్రజాస్వామిక హక్కుల సాధనకోసం గాంధీజీ అనుసరించిన సత్యాగ్రహ పంథా నేటి యువతరానికీ ఆచరణీయమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం వారి త్యాగనిరతని స్మరించుకుంటూ ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. న్యాయమైన ప్రజల ఆకాంక్షల కోసం, నిరంకుశ ప్రభుత్వాల మీద పోరాడే నాయకత్వం, విశాల దృక్పథంతో తమ పోరాట కార్యాచరణను రూపొందించుకోవాలనే తాత్వికతను గాంధీజీ జీవితం నుంచి నేర్చుకోవాల్సి ఉన్నదని కేసీఆర్ అన్నారు. పీడితులందరినీ సమన్వయం చేసుకుంటూ, భావజాల వ్యాప్తిని చేస్తూ, శాంతియుత పోరాటంలో భిన్న వర్గాలను ఐక్యసంఘటన శక్తిగా తీర్చిదిద్దుకోవాలనే గాంధీజీ ఆశయాలను ప్రతీ ఒక్కరు అనుసరించాలన్నారు. తెలంగాణ సాధన కోసం తాను ఒంటరిగా ముందడుగు వేసిన నాటినుంచి నేటి వరకు ఎన్ని కష్టాలొచ్చినా తాను స్థిత ప్రజ్ఞతతో అనుసరిస్తున్న కార్యాచరణలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ స్పష్టం చేశారు. విద్వేష పూరిత ప్రసంగాలను, కక్షపూరిత వైఖరులను విడనాడి, ప్రజల నడుమ శాంతి సౌభ్రాతృత్వం పరిఢవిల్లేలా పాలనను కొనసాగించడం ద్వారా మాత్రమే జాతిపిత మహాత్మాగాంధీకి మనం నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని కేసీఆర్ పునరుద్ఘాటించారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎస్పీ డా. శబరీష్,

మహబూబాబాద్, అక్టోబర్ 2 :జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం



మహబూబాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, పి., ఐ.పి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అందించిన సేవలను, అహింస, సత్యం, శాంతి వంటి ఆయన అమూల్యమైన సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు నేటి ఆధునిక పోలీసు వ్యవస్థకు ఎంతో మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది గాంధీజీ జీవితం నుండి స్ఫూర్తి పొంది, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, మత సామరస్యం మరియు ప్రజా రక్షణ కోసం పోలీసులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి పౌరుడి హక్కులను గౌరవిస్తూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం అనే గాంధీయ సూత్రాలకు అనుగుణంగా ప్రజలతో మమేకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వర్రావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చక్నవాడిలో తెలంగాణ ఖటిక్ సమాజ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రజాసేవా శిబిరం

### సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

హైదరాబాద్ : ఆరే–ఖటిక (ఖటిక్) సంఘం, ఆరే ఖటిక సూర్యవంశీ సంఘం, చక్నవాడి,





గోషామహల్ సహకారంతో 29 మరియు 30 సెప్టెంబర్ 2026 తేదీలలో ఎ.కె. భవన్, చందన్వాడి (చక్నవాడి), గోషామహల్, హైదరాబాద్లో రెండు రోజుల ప్రజాసేవా శిబిరాన్ని నిర్వహించనుంది. రెండు రోజులూ ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది.

ఈ కార్యక్రమం తెలంగాణ ఖటిక్ సమాజ్ ప్రగతి సమ్మేళన్ -- 0.2లో భాగంగా నిర్వహించబడుతోంది. సమాజ సభ్యులు మరియు సాధారణ ప్రజలకు అవసరమైన అనేక సేవలను ఒకే ప్రదేశంలో అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సంఘం నాయకులు తెలిపారు. సంబంధిత శాఖలు మరియు అధీకృత సంస్థల లభ్యత, అనుమతులకు లోబడి ఆధార్ సేవలు, మీ–సేవ సేవలు, ఓటర్ ఐడీ సేవలు, ఆరోగ్య పరీక్షలు/ఆరోగ్య అవగాహన, ౫×జ సేవలు, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఖాతా ప్రారంభం మరియు బ్యాంకింగ్ మార్గదర్శకత్వం, ఆర్థిక అక్షరాస్యత, హోమ్ లోన్ మార్గదర్శకత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన మరియు ఇతర ఉపయోగకరమైన ప్రజాసేవలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇంతకుముందు 05-09-2026 మరియు 06-09-2026 తేదీలలో జియాగూడ, హైదరాబాద్లో హైదరాబాద్ సిటీ ఆరే–ఖటిక (ఖటిక్) సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రజాసేవా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో సమాజ సభ్యులతో పాటు సాధారణ ప్రజలకు కూడా పలు ప్రజా సేవలు అందించబడ్డాయి. చక్నవాడిలో నిర్వహించనున్న ఈ శిబిరం ద్వారా ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు మరియు వివిధ కార్యాలయాలను వ్యక్తిగతంగా సంప్రదించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. చక్నవాడి, గోషామహల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# మత సామరస్యానికి విఘాతం కలిగిస్తున్న బీజేపీ విధి విధానాలు.

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి.

### మానుకోట జిల్లాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..








**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ తొర్రూరు/కురవి/ అక్టోబర్ 02 (ప్రజాబలం):** కేంద్రంలోని బిజెపి పాలన విధానాలు దేశంలో మతసామరస్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి ఆరోపించారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ అంటేనే మతసామరస్యానికి, పరమత సహనానికి ప్రతీక అని, అలా కోరుకున్నందుకే ఆర్ఎస్ఎస్ తుపాకి గుల్లకు బలి కావాల్సి వచ్చిందని గాంధీని కాల్చిన గాడ్సేలే దేశభక్తులని, వారే మాకు స్ఫూర్తి అనే నిస్సిగ్గుగా కేంద్రంలో పాలన చేస్తున్న పార్టీ చెబుతూ మెజారిటీ వాద రాజకీయాలతో మైనార్టీలకు తావు లేకుండా చేసే ప్రయత్నాలు ఈ దేశంలో పెద్ద ఎత్తున మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని వాటిని నివారించడానికి గాందేయ వాదులు, ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై భారతీయ సంస్కృతి భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడానికి గాంధీజీ స్ఫూర్తితో ఉద్యమించాలని అదే మహాత్మునికి మనం అందించే ఘన నివాళులు అని అన్నారు.

గాంధీ అనుసరించిన అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి..

భారత జాతిపిత మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా శాంతి మార్గాన్ని ఎంచుకొని ప్రతి ఒక్కరూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తొర్రూరు లైన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, తొర్రూరు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుర్ణపు రాంనర్సయ్య, చిల్డ్రన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సుంకరనేని నాగవాణి లు అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గాంధీ సర్కిల్లో గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు లైన్స్ క్లబ్ పూర్వ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో.....

జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన పుష్పాంజలి ఘటించారు. అనంతరం మచ్చ సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమపర్చిన పోరాటంలో జరిగిన యుద్ధాలలో భారతీయులు ఎంతోమంది అసువులు బాసారని,, ఇలాగే పోరాటాలు, కొట్లాటలతో దేనిని సాధించలేమని ఆలోచించి మహాత్మా గాంధీ శాంతియుత మార్గంలో పయనిస్తేనే స్వాతంత్రం సిద్ధిస్తుందని ఆనాటి నాయకులతో ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ తదితర శాంతియుత నిరసన లతో గాంధీజీ చేపట్టిన శాంతియుత మార్గమే బ్రిటీషుల క్రూరత్వాన్ని కూడా కరిగించి స్వాతంత్రం అందించేలా గాంధీజీ చేసిన కృషి ఎనలేనిదని గాంధీజీ ఎంచుకున్న అహింస మార్గం వల్లనే స్వతంత్రం సిద్ధించిందని అన్నారు. నేటి యువత ప్రజలందరూ గాంధీజీ చూపిన అహింస మార్గంలోనే పయనించి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.

## AVOPA ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



AVOPA ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పుప్పాలగూడ శాఖ అధ్యక్షులు దారం వేణుమాధవ్ అధ్యక్షతన గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా AVOPA రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ గారు మాట్లాడుతూ గాంధీజీ మా వైశ్యుడు అవ్వడం గర్వంగా భావిస్తున్నాము, గాంధీ గారి ఆశయాలను సమాజంలో వ్యాప్తింప చేయడంలో ఆర్యవైశ్యులు ముందున్నారు అని పేర్కొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పుప్పాలగూడ శాఖ ప్రధాన కార్యదర్శి దారం భానుచందర్, కోశాధికారి అప్పని యుగంధర్, పబ్బ మల్లేశం, అనుములపల్లి భాస్కర్, బూరుగు సాయిబాబా, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సిరిసిల్ల జిల్లాలో విషాదం.. విద్యుత్ షాక్‌తో దంపతులు మృతి

గంభీరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గంట దేవయ్య ? లక్ష్మి దంపతులు శుక్రవారం వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందారు. దేవయ్య, లక్ష్మి దంపతులు గ్రామ శివారున గల కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేస్తున్నారు. ఈ క్రమలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దేవయ్య, లక్ష్మి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## 102 యూనిట్ల రక్తదానం చేసిన దాతలు..

**జహీరాబాద్, అక్టోబర్ 2 ప్రజా బలం ప్రతినిధి:** గాంధీ జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 102 యూనిట్ల రక్తాన్ని యువజన సంఘం, మరియు





ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి వివిధ వర్గాల ప్రజలు, యువజన సంఘాల యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అదేవిధంగా రక్తదానం ద్వారా అత్యవసర సమయంలో అవసరమైన వారికి రక్తం అందుబాటులో ఉండేలా చేయడంలో శిబిరం ఉపయోగపడుతుందని ఆర్యవైశ్య యువజన నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం కార్యక్రమానికి సంఘం గౌరవ అధ్యక్షుడు బేజుగం రాజగోపాల్,అల్లాడి వీరేశం, మంకల్ సుభాష్, పొద్దుటూరి శ్రీనివాస్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. అలాగే మున్సిపల్ చైర్మన్ యూనుస్, వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, జహీరాబాద్ పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు పాల్గొని రక్తదాతలను అభినందించారు.

ప్రత్యేకంగా జహీరాబాద్‌లోని వివిధ కుల, యువజన సంఘాల అధ్యక్షులు, నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరానికి సహకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, "రక్తదానానికి స్పందించి 102 యూనిట్ల రక్తాన్ని అందించిన ప్రతి రక్తదాతకు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అన్ని పార్టీల సీనియర్ నాయకులు, వివిధ యువజన సంఘాల అధ్యక్షులు, నాయకులు, సభ్యులు మరియు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా

సమాజంలో రక్తదానంపై మరింత అవగాహన పెంచడంతో పాటు, అత్యవసర సమయంలో రక్తం అవసరమయ్యే రోగులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరెన్నో కొనసాగిస్తామని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. మరియు స్వచ్ఛంద, ఆరోగ్యవంతమైన దాతల నుంచి రక్తసేకరణకు సంబంధించిన వైద్యపరమైన పరిశీలనలు, ముందస్తు కౌన్సెలింగ్ వంటి ప్రక్రియలు రక్తదాన సేవల్లో భాగంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ యూత్ అధ్యక్షుడు ఎల్గోయి శ్రీకాంత్, సంఘం యూత్ ప్రెసిడెంట్ ఆకారపు శణ్ముఖ్, ప్రధాన కార్యదర్శి పబ్బతి రాకేష్, కోశాధికారి అల్లాడి వినయ్, జాయింట్ సెక్రటరీ బచ్చ సంగమేష్, జాయింట్ ట్రేజరర్ కార్తీక్ గోలివార్ తదితర యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు..

## వ్యవసాయ బోర్ల వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీ

## నిందితుడి అరెస్టు.. వైర్లు స్వాధీనం



**జహీరాబాద్, అక్టోబరు 2 ప్రజాబలం ప్రతినిధి:** వ్యవసాయ బోర్లు, బావుల వద్ద మోటార్లకు అమర్చిన విద్యుత్ వైర్లు, పొలాల పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలోని ఆయిల్‌ను చోరీ చేసిన కేసులో ఓ వ్యక్తిని హద్నూర్ పోలీసులు అరెస్టు చేశారు. రాంతీర్థ్, మీర్జాపూర్-ఎన్ గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ పొలాల్లో మోటార్లకు అమర్చిన విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ తన సిబ్బందితో కలిసి న్యాల్కల్ గ్రామ కూడలి వద్ద శుక్రవారం మధ్యాహ్నం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచితో వస్తుండగా పోలీసులు అతడిని ఆపి తనిఖీ చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అతడు అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారణలో అతడు జగన్నాథ్ వడ్డీ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. రాంతీర్థ్, మీర్జాపూర్-ఎన్ గ్రామ శివార్లలో తానే విద్యుత్ వైర్లను కత్తిరించి చోరీ చేసినట్లు అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. అతడి వద్ద ఉన్న సంచిలోని వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

## క్యాష్‌లెస్ వైద్య సేవలకై

## జర్నలిస్టుల పోస్టుకార్డు ఉద్యమం.

### గాంధీజీ జయంతి స్ఫూర్తితో తల్లాడ ప్రెస్ క్లబ్ వినూత్న నిరసన.

### జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రతకు

### ఈహెచ్ఎస్ పునరుద్ధరణే లక్ష్యం.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 2:** మహాత్మా గాంధీజీ జయంతి స్ఫూర్తితో తల్లాడ మండల జర్నలిస్టులు వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జర్నలిస్టులకు నిలిచిపోయిన క్యాష్‌లెస్ వైద్య సేవలను (ఈ హెచ్ ఎస్) తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తల్లాడలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు.



ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన పోస్టుకార్డులను ప్రదర్శించారు. జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వ దృష్టికి శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తీసుకెళ్లేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ రాత్రింబవళ్లు విధులు నిర్వహించే జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని పలువురు తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ సీనియర్ జర్నలిస్టులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ఎండి ముస్తఫా ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అందుబాటులో ఉన్న క్యాష్‌లెస్ వైద్య సేవలు నిలిచిపోవడంతో అనారోగ్య సమయంలో జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో భారీగా వైద్య ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో అమల్లో ఉన్న ఈ హెచ్ ఎస్ క్యాష్‌లెస్ వైద్య సేవలను పునరుద్ధరించి, గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వందలాది పోస్టుకార్డులను ముఖ్యమంత్రి, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులకు పంపించి సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

తల్లాడ మండల ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రెస్ క్లబ్ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, గౌరవాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ఎం.డి. ముస్తఫా,గౌరవ కమిటీ సభ్యులు మునుకూరి అప్పిరెడ్డి నేతృత్వంలో దశలవారీగా జర్నలిస్టుల సంక్షేమం, క్లబ్ అభివృద్ధి కోసం కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,కమిటీ సభ్యులు షేక్ రోబో,గురజాల నారాయణ,పొన్నం శ్రీనివాసరావు,గుమ్మా నరేష్,గొడ్ల శ్రీనివాస్, ధూపాటి నరేష్, రాజు,అద్దంకి ప్రసాద్, మేడి యాకోబు,షేక్ సైదా,రుద్రాక్ష నరసింహాచారి, కరుణాకర్ రెడ్డి,సైదా, గొల్లమందల నాగబాబు,ఇప్పేపల్లి బాబురావు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో మహాత్మా గాంధీ జయంతి సంబరాలు

### ముఖ్య అతిథులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ పరశురాం

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం



పట్లూరు గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు అహింస వాది ప్రేమ స్వరూపి అహింస ఆయుధంగా సత్యం మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల లో స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిన వ్యక్తి మహాత్మా గాంధీ సత్యం అహింస సహనం మానవత్వం సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువల ఆచరించిన వ్యక్తి మన బాపూజీ మహాత్మా గాంధీ అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు అలాగే గ్రామ సంబంధించినచిత్రపటం ప్రజలందరి ముందు చక్కగా అలంకరణ చేసి ఆరాధకరమైన అందమైన రంగులతో ముస్తాబు చేసి తదుపరిగా మహాత్మా గాంధీ జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ పరుశురాం ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ పరుశురాం, ఉప సర్పంచ్ అఖిల్,టి ఏ సత్యనారాయణ, వార్డు మెంబర్లు యువ నాయకులుసెక్రెటరీ గోపాల్, మాజీ ఎంపీటీసీలు రాజు, సురేష్, మహేష్, మరియు విలేజ్ కాంగ్రెస్ పార్టీప్రెసిడెంట్ చాట్ల రాకేష్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఫీల్డ్ అసిస్టెంట్ లు రాజు, విశ్వనాథం, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు యువకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు

## పిల్లిగుండ్ల గ్రామంలో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పెల్లి గుండ్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి తెలిపారు స్వాతంత్ర సమరయోధుడు సత్యమే మాట్లాడాలి సత్యమే పలకాలి సత్యమే జయం అంటూ అహింస వాదిగా శాంతి సమాధానం సహనం ఓర్పు గొప్ప వ్యక్తిత్వం ఉన్న వారు అహింస ఆయుధంగా సత్యం మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిన వ్యక్తి మన బాపూజీ అని గ్రామ సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి, గ్రామపంచాయతీ వార్డుసభ్యులు గ్రామ పెద్దలు టి టి ఏ విశ్వనాథం, గ్రామ సెక్రెటరీ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమం పాల్గొని విజయవంతం చేశారని గ్రామ సర్పంచ్ ఆకుల పద్మ సంజీవరెడ్డి తెలిపారు



## గాంధీ ఆకాంక్షలనుగుణంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో స్వచ్ఛా భారత్ కార్యక్రమాలు

సికింద్రాబాద్. స్వతంత్ర భారత్ మాత్రమే కాదు స్వచ్ఛ భారత్ కావాలనే మహాత్మా గాంధీ ఆకాంక్షలనుగుణంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో స్వచ్ఛా భారత్ కార్యక్రమాలు సాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్ చిలకల గూడలో అంగన్ మిలన్ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బీజేపీ నేతలతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేహాన్ని, ఇంటిని, గల్లిని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గ్రామాలను, నగరాలను దేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అనేక దేశాలు స్వచ్ఛతకు, శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.బైట్.. రామచంద్రరావు (బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు)

## నీటి నిల్వలు తగ్గుముఖం.. హైదరాబాద్‌కు సరఫరాపై ఆందోళన

**(హెచ్. ప్రతాప్)**

హైదరాబాద్‌కు తాగునీటి సరఫరాపై నైరుతి రుతుపవనాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నగరానికి నీటిని అందించే ప్రధాన జలాశయాల్లో నిల్వలు ఆశించినంతగా పెరగలేదు. ముఖ్యంగా సింగూరు జలాశయంలో నీటి మట్టం గణనీయంగా తగ్గడంతో రానున్న రోజుల్లో తాగునీటి సరఫరాను సజావుగా కొనసాగించడం జలమండలికి సవాలుగా మారే పరిస్థితి కనిపిస్తోంది.

హైదరాబాద్‌కు సింగూరు--మంజీరా వ్యవస్థ నుంచి ప్రస్తుతం రోజుకు సుమారు 90 నుంచి 100 మిలియన్ గ్యాలన్ల నీరు సరఫరా అవుతోంది. అయితే ప్రస్తుతం సింగూరులో అందుబాటులో ఉన్న నీరు ఇదే స్థాయిలో వినియోగిస్తే మరో 67 రోజులకు మాత్రమే సరిపోతుందని అంచనా. గత ఏడాది ఇదే సమయంలో సింగూరులో 16.624 టీఎంసీలకు పైగా నీరు ఉండగా, ప్రస్తుతం నిల్వలు సుమారు 4.027 టీఎంసీలకు పరిమితమయ్యాయి. దీంతో పరిస్థితిని జలమండలి అధికారులు నిశితంగా సమీక్షిస్తున్నారు.

నగరానికి నీరందించే ఇతర ప్రధాన జలాశయాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ సింగూరు తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. నాగార్జునసాగర్ పూర్తి సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా ప్రస్తుతం 180.700 టీఎంసీలు, ఎల్లంపల్లిలో 20.175 టీఎంసీల సామర్థ్యానికి 18.203 టీఎంసీలు ఉన్నాయి. ఉస్మాన్‌సాగర్‌లో 2.275 టీఎంసీలు, హిమాయత్‌సాగర్‌లో 2.253 టీఎంసీల నీటి నిల్వలు నమోదయ్యాయి.

సింగూరులో పరిస్థితి మరింత దిగజారితే ప్రత్యామ్నాయ నీటి సరఫరా ప్రణాళికను అమలు చేసేందుకు జలమండలి సన్నద్ధమవుతోంది. అవసరమైతే ఇతర వనరుల నుంచి అదనంగా నీటిని తరలించడం, సరఫరా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం వంటి మార్గాలను పరిశీలిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో సరఫరా పరిమాణం లేదా వ్యవధిని సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి కూడా రావచ్చని భావిస్తున్నారు.

నీటి కొరత ప్రభావం పెరిగితే ట్యాంకర్లకు డిమాండ్ కూడా భారీగా పెరిగే అవకాశముంది. అందువల్ల ఇప్పటి నుంచే నీటి వృథాను అరికట్టడం, లీకేజీలను వెంటనే నివారించడం, గృహాలు--వాణిజ్య సంస్థల్లో నీటిని పొదుపుగా వినియోగించడం కీలకం. జలాశయాల్లోకి కొత్తగా వచ్చే నీటిపైనే ఆధారపడకుండా, అందుబాటులో ఉన్న ప్రతి చుక్కను సమర్థంగా వినియోగించడమే రానున్న నెలల్లో నగర నీటి భద్రతకు కీలకం కానుంది.

## లోక్ సత్తా పార్టీ 20 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు

**గత ప్రభుత్వ అక్రమాలపై గట్టి చర్యలు తీసుకోవాలి**

**త్వరలో లోక్ సత్తా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం**

**లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు**

హైదరాబాద్ అక్టోబర్ 2::రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 33 నెలలు గడిచిపోయినా పాలనపై పట్టు సాధించలేదని ప్రజా సమస్యలు పక్కనబెట్టి గత ప్రభుత్వంపై నిందలు, ఆరోపణలు చేస్తూ ఇచ్చిన హామీలను మభ్య పెడుతూ కాలం వెళ్లదీస్తుందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జరిగిన లోక్ సత్తా పార్టీ 20 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా





ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పై విధంగా అన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై గాయి గాయి చేయకుండా గట్టి చర్యలు చేపట్టాలని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని దోషులను ప్రజల ముందు ఉంచాలని తుమ్మనపల్లి డిమాండ్ చేశారు. ప్రజలు ఇచ్చిన విశేష అధికారాలను పక్కన బెట్టుకొని గత పాలకుల అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో తాత్సారం ఎందుకు అని ఆయన సూటిగా ప్రశ్నించారు. లోక్ సత్తా పార్టీని సంస్థాగతంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్మాణం చేస్తామని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉధృతంగా నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారాలపై ప్రజలను సమాయత్తం చేసి పోరాటాలను నిర్మిస్తామని తుమ్మనపల్లి స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెట్ల జగన్, సరోజాదేవి, చలపతి రావు, లోహిత్ కుమార్ , విజయ్ , దొడ్డ శేఖర్ , కొప్పుల శ్రీధర్, కాసోజు శివ,

వంగల రామాచారి, శివరామ కృష్ణ, మారుమోకం వెంకటీ, కుందేటి రవి, బాణాల ద్రోణ చారి, పద్మా శేఖర్, శ్రీనివాస్ రావు, వెంకట్ నారాయణ, ప్రభాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.



## మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో బి.ఎస్.జి.

హైదరాబాద్ అక్టోబర్ 2:ఎల్.బి. స్టేడియంలో పూజ్య మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మన బి.ఎస్.జి. హైదరాబాద్ జిల్లా సంఘం పాల్గొంది. జిల్లా కార్యదర్శి శ్రీ వి. లక్ష్మణ్ నాయక్, డాక్టర్ వి. రాములు నాయక్ మరియు స్కౌట్స్, గైడ్స్ హాజరయ్యారు.

## అక్రమ మద్యం విక్రయాలపై దాడి చేసిన ఉయ్యూరు టౌన్ పోలీసులు

**అదుపులో ఒక వ్యక్తి, రెండు కేసుల మద్యం స్వాధీనం**



ఉయ్యూరు: పట్టణంలోని వీఆర్‌కేఎం స్కూల్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ధోండపాటి ప్రసాద్ (48)ను ఎస్సై మల్లికాసులు నేతృత్వంలోని పోలీసు బృందం అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రెండు కేసుల మద్యాన్ని స్వాధీనం చేసుకోవటం జరిగింది, దానిపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుగుతుందని, అక్రమ మద్యం దుకాణాల పైన, అలాగే డ్రై డే రోజున మద్యం అమ్మకాల మీద కఠినమైన చర్యలు ఉంటాయని ఉయ్యూరు టౌన్ సిఐ టివివి రామారావు హెచ్చరించారు

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులే

**గ్రామ పాలనాధికారుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను!**

**ఆయా డిమాండ్లు పరిష్కారమయ్యేలా మా వంతుగా కృషి చేస్తాం**

**జీపీవోల ప్రథమ మహాసభలో నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి అక్టోబర్ 2:ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులేనని డీసీసీ మాజీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారిదే కీలక పాత్ర అని ఆమె వివరించారు. గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ, సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రథమ మహాసభకు డీసీసీ మాజీ అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించి వీఆర్వో వ్యవస్థను నాశనం చేసిందన్నారు. వాళ్ల చేసే భూ అక్రమాలు వెలుగులోకి రావద్దని ఉద్దేశంతోనే వీఆర్వో వ్యవస్థను తొలగించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే, తిరిగి వారి సేవలను వినియోగించుకునేలా గ్రామ పాలనాధికారులుగా నియమించారని ఆమె గుర్తు చేశారు. రానున్న రోజుల్లోనూ వారిని




మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కొన్ని డిమాండ్లను నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ఈ డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని ఆమె హామీ ఇచ్చారు. వాటి పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మల్లారం అర్జున్, విజయ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం. చిరంజీవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వి రాజ్, జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

## కేటీఆర్ ఆస్తుల పెరుగుదలపై సమాధానం చెప్పాలి

**సిరిసిల్ల గడ్డపై మూడు రంగుల జెండా ఎగరడం ఖాయం**

**మిస్టర్ వినోద్ కుమార్ రావు నేను చెప్పేది విను**

**--రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న భారీ ర్యాలీ, బహిరంగ సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాయకులు అసహనంతో మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు, కౌన్సిలర్లు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు లక్ష మందికి పైగా హాజరయ్యారని, జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేశారని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు.

కేటీఆర్ తన వ్యాపారాల గురించి వివిధ సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, హోటళ్ల వ్యాపారం ద్వారా ఆస్తులు సంపాదించడంపై వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఒకవైపు నేతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, మరోవైపు వ్యక్తిగత వ్యాపారాలు విస్తరించడంపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉందన్నారు.

2009 నుంచి 2026 వరకు కేటీఆర్ ఆస్తులు




1,400 శాతం పెరిగాయని, హరీశ్‌రావు ఆస్తులు 3,400 శాతం పెరిగాయని పేర్కొంటూ, ఈ వివరాలపై వారు స్పష్టత ఇవ్వాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్నట్లు చెబుతున్న రూ.1,400 కోట్ల నిధుల మూలాలపై కూడా స్పష్టత ఇవ్వాలని ఆది శ్రీనివాస్ కోరారు. పార్టీ నిధులపై బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులు చేసినట్టు ప్రస్తావిస్తున్న వ్యాఖ్యలకు నాయకత్వం సమాధానం చెప్పాలని అన్నారు. సిరిసిల్లకు జిల్లా హోదా కల్పించే విషయంలో గతంలో కేటీఆర్ వైఖరిపై కూడా ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నీటి సరఫరాపై వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆది శ్రీనివాస్ అన్నారు. గుడి చెరువు అభివృద్ధి పనులకు సంబంధించి ఖర్చు విషయంలో బీఆర్ఎస్ నాయకులు చెబుతున్న లెక్కలు వాస్తవాలకు అనుగుణంగా లేవని విమర్శించారు.

బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల విషయంలోనూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. హుడా నుంచి వచ్చిన నిధులు వెనక్కి వెళ్లిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమై తిరిగి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. రాజన్న ఆలయానికి సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్ నిధులను పోచమ్మ ఆలయ నిర్మాణానికి వినియోగించారని, వాటికి సంబంధించిన ఆర్థిక బాధ్యతలను ప్రస్తుత ప్రభుత్వం భరిస్తోందని పేర్కొన్నారు.

ట్యాంక్‌బండ్ పార్కు పనులను రూ.12 కోట్లతో పూర్తి చేశామని, బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణానికి గతంలో శంకుస్థాపన చేసినప్పటికీ భూసేకరణ ఎందుకు పూర్తి చేయలేదని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు.

సిరిసిల్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎగువ మానేరు నుంచి మల్కాపేటకు కాలువ నిర్మాణం విషయంలోనూ గత పాలకులు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

కలికోట సూరమ్మ ప్రాజెక్టు విషయంలో భూసేకరణ పూర్తి చేయకుండానే గత ప్రభుత్వం శంకుస్థాపన చేసి ప్రజలకు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. అభివృద్ధి పనుల విషయంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు చెందాల్సిన భూములు, వనరుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు.

బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్న ఆయన, రానున్న ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# వన్యప్రాణి సంరక్షణపై అవగాహన ర్యాలీ

## అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ చేతుల మీదుగా అవగాహన బ్రోచర్ ఆవిష్కరణ

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజలు అక్టోబర్ 2:**వన్యప్రాణుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా తల్లాడలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి అటవీ డివిజన్ పరిధిలోని తల్లాడ రేంజ్‌లో ఉన్న కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌లోని వన్యప్రాణులు,





జీవవైవిధ్యాన్ని ప్రతిబింబించే అవగాహన బ్రోచర్‌ను అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ తల్లాడ మండల రెవెన్యూ కార్యాలయంలో ఆవిష్కరించారు. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వన్యప్రాణుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రకృతి సంపదను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.

వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీ రేంజ్ అధికారి జీ. ఉమా ఆధ్వర్యంలో తల్లాడలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొని ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వన్యప్రాణులను కాపాడాలని, అడవులను పరిరక్షించాలని, అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అవగాహన ర్యాలీ అనంతరం తల్లాడ మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. కరుణాకర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి అంబటి శ్రీధర్ రాజు, అటవీ రేంజ్ అధికారి జీ. ఉమా, అటవీ శాఖ అధికారులు సురేష్, కవిత, కిషోర్, అటవీ బీట్ అధికారులు స్వాతి, భీమా, సిద్ధారావు, అటవీ శాఖ సిబ్బంది, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి.

**ఆర్యవైశ్య సంఘం తల్లాడ మండల అధ్యక్షులు నంబూరి.**

**ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు .**

**శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ వద్ద జాతీయ పతాకావిష్కరణ.**

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 2:**మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని తల్లాడ మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తల్లాడలోని శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ వద్ద ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు నంబూరి మోహన్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం,సత్యం, శాంతి మార్గాల ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ సమైక్యత, సామాజిక బాధ్యత, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడు అనుమోల సర్వేశ్వరరావు, జవ్వాజి పెద్ద నగేష్, వేమిశెట్టి వెంకటయ్య, నంబూరి నాగేశ్వరరావు, పసుమర్తి భద్రయ్య, వేమిశెట్టి జగదీష్, కుంచం రామకృష్ణ, పసుమర్తి మురళి, నంబూరి బాబు,ఎన్ కే డి ప్రసాద్,మిట్టపల్లి కృష్ణ,పసుమర్తి కాశి, బండారు భద్రయ్య, వేమిశెట్టి సంతోష్, లగడపాటి నెహ్రూ, వేమిశెట్టి శంకర్, కొత్తూరు సతీష్, కుమార్,షరాబు మణికంఠ,వేమిశెట్టి పార్థసారథి, గోపాలకృష్ణ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి..
# మెదక్ పట్టణంలో ఘటన




మెదక్ : మెదక్ పట్టణ పరిధిలోని సీడబ్ల్యూసీ గోదాం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో మెదక్ పట్టణానికి చెందిన సద్దాం (40) అక్కడికక్కడే మృతి చెందాడు. సద్దాం కందుర్ కోసం నిత్యావసర వస్తువులు తీసుకురావడానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి పెద్ద మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న మెదక్ పట్టణ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును మెదక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో వైభవంగా గాంధీ జయంతి వేడుకలు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 02 ఏటూరు నాగారం** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత గ మహాత్మా గాంధీ చిత్రపటానికి, పూలమాలలు వేసి సంతోషం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ, గాంధీజీ చూపించిన సత్యం, అహింస, పరిశుభ్రత మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన, స్వచ్ఛమైన గ్రామాభివృద్ధే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం వీబీజీ రామ్ జీ స్వచ్ఛతా హీ సేవా తదితర కార్యక్రమాలు) గురించి వివరంగా మాట్లాడడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి.

## ఐజేయు సంఘాల డిమాండ్, గాంధీ విగ్రహానికి వినతి పత్రం.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 2:**సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వీడాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తల్లాడ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఐజేయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తల్లాడలో వినూత్న నిరసన చేపట్టారు. స్థానిక గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎండి బహుదూర్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు సమాజం కోసం శ్రమిస్తున్న గ్రామీణ, పట్టణ ప్రాంత జర్నలిస్టుల జీవితాలు నేటికీ అనిశ్చితిలోనే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం వర్తించేలా పరిమితులు లేని హెల్త్‌కార్డులు జారీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న అక్రెడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పాత్రికేయులకు సమగ్ర రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఘనంగా జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బహుదూర్ కేక్ కట్ చేసి, సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లాలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ఏనుగు వెంకటేశ్వరరావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమాల్లో దాసరి శ్రీనివాసరావు, గొడ్ల బాబురావు, దేవళ్ల ఉపేంద్ర, ఇసనపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గొడ్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, కాంపాటి రవి, కొత్తపల్లి విజయ్, రేగళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా శాంతియుత ప్రత్యేక గ్రామసభ.






**మెదక్ జిల్లా కొల్చారం మండలం ప్రతినిధి (ప్రజాబలం).** కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ లతా శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు విచ్చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా శాంతియుతంగా గ్రామాలలో సస్యశ్యామలంగా పరిష్కరించుకోవాలని పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీకున్నిస్తా బేగం ఏపీఓ మైపాల్ రెడ్డి ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రాటా నూతన అధ్యక్షుడిగా. రామచంద్ర రాజు

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ట్రేడర్స్ (ఖీయం) అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా. రామచంద్ర రాజు ఎన్నికయ్యారు. సోమాజిగుడాలని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన అధ్యక్షుడికి ఆయన బాధ్యతలు అప్పగించారు. సుమారు 77 సంవత్సరాల క్రితం ఈ అసోసియేషన్ ప్రారంభం అయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నియమ నిబంధనలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న స్థాయి ఏసీల నుంచి భారీ పరిశ్రమలకు ఏసీలను ఏర్పాటు చేసే సంస్థలు సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ అసోసియేషన్ వినియోగదారులు, ట్రేడర్స్ కు మధ్య సయోధ్యకు ప్రయత్నిస్తుందని తెలిపారు. అనుకోని సందర్భాలలో తలెత్తే చిన్నపాటి సమస్యలను చర్చల ద్వారా పరిష్కారానికి ప్రయత్నిస్తుందని చెప్పారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పాండు రంగ ప్రభువు, కార్యదర్శిగా తరుణ్ సెభాష్టియన్ లు వ్యవహరించరున్నారు.

# యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించిన అమెరికా దేశస్థులు





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 02** వెంకటాపురం ములుగు జిల్లాలోని వెంకటాపురం మండల కేంద్రంలోని పాలంపేటలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ రామలింగేశ్వర దేవాలయం ను ప్రపంచ గుర్తింపు పొందడంతో ప్రపంచంలోని అనేక దేశాల నుంచి భక్తులు ప్రతిరోజు కొన్ని వందల మంది పర్యటక ప్రాంతంగా పేరుగాంచిన రామప్ప దేవాలయం ను ఈరోజు అమెరికా దేశస్థులు రామప్ప లో కొలువై ఉన్న శివలింగాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు తథానంతరం కాకతీలు నిర్మించిన రామప్ప చెరువు దేవాలయం సంబంధించిన సమాచారాన్ని రామప్ప దేవాలయ టూరిజం గైడ్ వెంకట్ విదేశీయులకు రామప్ప దేవాలయం చరిత్ర గురించి అర్థమయ్యే విధంగా తెలియజేశారు

ఈ కార్యక్రమంలో స్టేట్ టూరిజం గైడ్ శశి మరియు టూరిస్ట్ పోలీసులు బద్రు శ్రీనివాస్ అరుణ్ శ్రీకాంత్ పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 02** ఏటూరు నాగారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో నేషనల్ హెల్త్ మిషన్ లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా శుక్రవారం సామాజిక వైద్యశాలలో వినూత్నంగా నిరసన తెలిపారు ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న జీఎన్ఎమ్ ఏఎన్ఎం పేషెంట్ కేర్ షానిటేషన్ సపోర్టింగ్ స్టాఫ్ సెక్యూరిటీ గార్డ్స్ ల్యాబ్ టెక్నీషియన్ బ్లడ్ బ్యాంక్ ఫార్మసిస్ట్ ఉద్యోగులు నిరసన తెలుపుతూ ప్రభుత్వం వెంటనే నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న ఉద్యోగులందరికి జీతాలు పెంచుతూ రెగ్యులరేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రతి నెల 1వ తారీఖున జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే ప్రభుత్వం నుంచి ప్రతి ఒక్క ఉద్యోగి ఆరోగ్య భద్రత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ విజయ్ కుమార్ స్రవంతి సత్యవతి సుమలత మానస నిర్మల సౌజన్య స్వప్న సంధ్య వెంకట్ దేవరాజ్ రాజేష్ భరత్ చిన్నన్న యశోద తదితరులు పాల్గొన్నారు

# గాంధీ జయంతి సందర్భంగా సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆవరణలో స్వచ్ఛభారత్



**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి అక్టోబర్ 02** కన్నాయి గూడెం కన్నాయి గూడెం మండల కేంద్రంలోని తుపాకులగూడెం సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన సిఆర్పిఎఫ్ అధికారులు గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ పురం అధ్యక్షురాలు పీరీల స్వప్న బెటాలియన్ అధికారులు పోలీస్ జవాన్ పాల్గొన్నారు

## ఘనంగా జరుపుకున్న గౌలికార్ రాజేష్ జన్మదిన వేడుకలు



బంజారాహిల్స్: గ్రేటర్ హైదరాబాద్ ఆరెకటిక సంఘం అధ్యక్షులు గౌలికర్ రాజేష్,కు సన్మానం చేసి కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ క్రమంలో ఆరెకటిగా రాష్ట్ర నాయకులు బి సూర్య భాయ్, కమలే కర్ జానకిరామ్, ఆరెకటిక సంఘం జనరల్ కమలే కార్ సందీప్,కోశాధికారి జమాల్పూర్ సాయిబాబా ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు ఉ ల్కుందాకర్, ఏ గంగారాం, పి రాకేష్, యూత్ అధ్యక్షులు బాలాజీ గోగికార్, యూత్ నాయకులు పి రాకేష్ రాజ్, పి నవీన్ కుమార్, వి ధనంజయ్, వి విశాల్ , సిద్ధూ తదితరులు పాల్గొన్నారు

## భారతీయులకు అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా జాంజిబార్

భారతీయ కొనుగోలుదారులకు జాంజిబార్ లోని రియల్ ఎస్టేట్ అవకాశాలను పరిచయం చేసేందుకు ఫ్లోటాన్ ఆఫ్రికా లిమిటెడ్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్, తెలంగాణకు చెందిన పెట్టుబడిదారులకు జాంజిబార్ లోని రియల్ ఎస్టేట్, హాలిడే హోమ్స్, లైఫ్ స్టైల్ లివింగ్, పెట్టుబడి అవకాశాలను చేరువ చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. హిందూ మహాసముద్రంలోని ప్రశాంతమైన, సుందరమైన దీవుల్లో జాంజిబార్ ఒకటని, భారతదేశం నుంచి సుమారు 8 నుంచి 10 గంటల ప్రయాణ దూరంలో ఉందని తెలిపారు. పర్యాటక రంగంతో పాటు రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కూడా జాంజిబార్ లో అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తీరప్రాంత జీవనశైలికి అనుగుణంగా ఆధునిక నివాసాలను అందించడంతో పాటు, పెట్టుబడిదారులకు వివిధ రకాల రియల్ ఎస్టేట్ అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొంది.

# మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 02 కలెక్టరేట్** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గాంధీజీ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ 1869 అక్టోబర్ 2 న గుజరాత్ లోని పోరుబందర్లో జన్మించారని తెలిపారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని, సత్యము, అహింసలు గాంధీజి నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పారని వివరించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, డిఐఓ అప్పలనాయుడు, జిఎం ఇండస్ట్రిస్ సిద్ధార్థ రెడ్డి, ఎస్.సి కార్పొరేషన్ ఈడి ధర్మ నాయక్, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, ఈడిఎం దేవేందర్, కాంప్లెక్స్ లోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా నాయకుడిని అవమానించిన పంచాయతీ కార్యదర్శి గ్రామసర్పంచ్.



మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామపంచాయతీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వేడుకను ఉద్దేశించి సర్పంచ్ అధ్యక్షతన పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గ్రామ సభ లో గల ప్రజలను ఉద్దేశించి పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ వాళ్లకు అనుగుణంగా ఉండబడిన ప్రజా ప్రతినిధులకు




గ్రామ సభలో కుర్చీలు వేసి బీజేపీ జిల్లా నాయకులు దాసు నరసింహులు గారిని అవమానించడం జరిగింది ఇట్టి విషయంపై గ్రామ ప్రజలు అడగగా ఉద్రిక్త వాతావరణం లో గ్రామసభ జరిగింది దీనికి అనుగుణంగా ప్రతిపక్షాలు గ్రామపంచాయతీ నిధులను లెక్కలు అడగగా సరైన సమాధానం



చెప్పకపోవడంతో గ్రామ సభలో ప్రజల మధ్యలో ఉద్రిక్తత నెలకొంది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గంగ స్వామి దగ్గు దుర్గయ్య మధులత ప్రసాద్ సంతోషిని మాజీ ఉపసర్పంచ్ వనజ పందరి అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్త నవనీత ఐకెపి సీఏ సమంత టిఆర్ఎస్ నాయకులు దగ్గు మల్లేశం కర్రె పెద్ద సంజీవులు గ్రామ ప్రజలు యువకులు వడ్ల గణేష్ బైండ్ల ప్రభాకర్ కొప్పుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# శని అమావాస్య వేడుకలకు శ్రీకారం..!

### గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి

### - ఉత్సవాలు విజయవంతం చేయండి అవధూత గిరి

### - మూడు రోజులపాటు ఉత్సవాలు

**జహీరాబాద్, సెప్టెంబర్ 2 ప్రజాబలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దీపూర్ దత్తగిరి క్షేత్రంలోని శ్రీ శని ఘాట్‌లో ఈనెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న శని అమావాస్య



ఉత్సవాల గోడపత్రికను శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజుతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ మాట్లాడుతూ.. ఈనెల 10న శని అమావాస్య సందర్భంగా శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృత తైలాభిషేకం, రుద్రాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ, ఆధ్యాత్మిక గురువులు, ప్రవచనకర్తలు, ఉత్సవాలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున పాటిల్, మునిపల్లి మాజీ ఎంపీపీ తాటిపల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాచేపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఘర్షణ

పల్నాడు దాచేపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ యాదవ్, నడికుడి సర్వేయర్ హనుమంతు కొట్టుకున్నారు. తన భూమి వివరాలను వెబ్ ల్యాండ్ లో నమోదు చేయాలని ఏడాదిగా రెవెన్యూ అధికారుల చుట్టూ నడికుడి గ్రామానికి చెందిన సంధ్య తిరుగుతోంది. తనకు ఉన్న భూమిలో కొంత వెబ్ ల్యాండ్ లో నమోదు కాలేదని అధికారులను సంధ్య కోరింది. గత ఏడాది నుంచి తిరుగుతున్నా వీఆర్వో , సర్వేయర్ పట్టించుకోక పోవడంతో తాసీల్దార్ శ్రీనివాస్ ని ఆశ్రయించింది. సదరు భూమిని పరిశీలించి నివేదిక ఇవ్వాలని నడికుడి వీఆర్వో, సర్వేయర్ కి ఎమ్మార్వో ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మార్వో ఆదేశించినా సమస్య పరిష్కరించకుండా నడికుడి వీఆర్వో , సర్వేయర్ నిర్లక్ష్యం వహించారు. తన కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని సర్వేయర్ కి ఎమ్మార్వో ఆదేశాలు ఇచ్చారు.

# జోగిపేట్ లో ఘనంగా గాంధీ మహాత్ముడి జయంతి వేడుకలు

### ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ
### అందోల్ -జోగిపేట మున్సిపాలిటీ
### కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ జిశన్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ, అని ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ జిశాన్, అన్నారు. మహాత్మా గాంధీ జయంతినిపురస్కరించుకొని,జోగిపేట పట్టణంలోని క్లాక్ టవర్ దగ్గర ఉన్న మహాత్మా గాంధీ, విగ్రహానికి జోగిపేట్,మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ మొహమ్మద్ జిశాన్, స్థానిక నాయకులతో కలిసి, పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు,ఈసందర్భంగా, ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సత్యం, అహింస,పద్ధతుల ద్వారా, దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత నాయకుడు మాత్మ గాంధీ అని కొనియాడారు,ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు,నేటి తరాలకు మహాత్మా గాంధీ చరితను తెలియజేసే విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఆవర ణలో, విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో సైతం ఏర్పాటు చేశామని తెలిపారు,ఈ కార్యక్రమంలో జోగిపేట్ పట్టణ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమ్ ఎంబీ చర్చిలో ఘనంగా 'రైస్ అప్' యూత్ రిట్రీట్ వేడుకలు



**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 02 :** బాలానగర్ డివిజన్ పరధిలోని ఎలిమ్ ఎంబీ చర్చిలో 'రైస్ అప్' (రైస్ అప్ ) యూత్ రిట్రీట్ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఎంబీసీ (ఎంబీసీ ) యూత్ ఆధ్వర్యంలో, చర్చి కమిటీ ప్రత్యేక సహకారంతో జరిగిన ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కూడికలో స్థానిక యువతీ యువకులతో పాటు వివిధ సంఘాలకు చెందిన యవనస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. భక్తిశ్రద్ధలు,అత్యంత ఉత్సాహభరితమైన కీర్తనలు, స్తుతి ఆరాధనతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ?ఈ కార్యక్రమానికి పాస్టర్ ఎర్నెస్ట్ మోహంతి, జూబ్లీహిల్స్ క్రిస్టియన్ మైనారిటీ సభ్యురాలు టి. ప్రవీణ, న్యాయనిర్ణేతలు దినకర్ మరియు నిర్మల దినకర్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ?ఎలిమ్ ఎంబీ చర్చ్ పాస్టర్ రెవ. జి.కె. ప్రసాద్ మాట్లాడుతూ.ఇలాంటి యూత్ రిట్రీట్ ప్రోగ్రామ్‌లు యువతీ యువకుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయి. నేటి సమాజంలో యువత తమ జీవితాల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకం. ఈ ప్రోగ్రామ్ ద్వారా లభించే దైవసందేశం యువతలో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యాన్ని, నిరీక్షణను నింపుతుంది" అని పేర్కొన్నారు. ?ముఖ్య వక్తగా విచ్చేసిన దైవజనులు పాస్టర్ ఎర్నెస్ట్ మోహంతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న మానసిక, సామాజిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బైబిల్ ఆధారిత పరిష్కారాలను వివరించారు. వివిధ రకాల చెడు అలవాట్లు, వ్యసనాల బారిన పడకుండా దైవమార్గంలో ఎలా విజయం సాధించవచ్చో శక్తివంతమైన సందేశం ద్వారా మార్గదర్శనం చేశారు. విద్య, కెరీర్, వ్యక్తిగత జీవితంలో ఎదురవుతున్న గందరగోళాల నుండి విముక్తి పొంది ప్రకాశవంతమైన భవిష్యత్తును అందుకునేలా యువత కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ?ఆధ్యాత్మిక సందేశాలతో పాటు యువతలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.? వాక్య పరిజ్ఞానాన్ని, సంగీత ప్రతిభను పరీక్షించేలా బైబిల్ క్విజ్, పాటల పోటీలు ఉత్సాహంగా సాగాయి. యువత ఆలోచనా దృక్పథాన్ని పదునుపెట్టే చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ?ఈ రిట్రీట్ ద్వారా తమ జీవితాల్లో ఆత్మసంబంధమైన బలాన్ని, నూతన ఉత్సాహాన్ని పొందుకున్నామని పాల్గొన్న యువతీ యువకులు తమ సాక్ష్యాలను ఆనందంగా పంచుకున్నారు. కార్యక్రమ ముగింపులో, రిట్రీట్ విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన చర్చి యూత్ కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు, చర్చి కమిటీ చైర్మన్ ఏమ్.జె. పరంజ్యోతి, కార్యదర్శి బి. సుదర్శనం, కోశాధికారి జి. సంజీవ్, ఇతర సభ్యులకు పాస్టర్ రెవ. జి.కె. ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దైవజనుల ముగింపు ప్రార్థన దైవాశీర్వాదంతో 'రైస్ అప్' వేడుకలు మధురానుభూతులతో సంపూర్ణమయ్యాయి.

# మోమిన్ పేట్ బాలుర వసతి గృహంలో గాంధీ జయంతి సంబరాలు

### బాలుర వసతి గృహ అధికారి తుల్జారాం గౌడ్





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 2 (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మో మిన్ పేట్ మండలం బాలు ర వసతి గృహంలో స్వాతంత్ర సమరయోధులు అహింస వాది ప్రేమ స్వరూపి అహింస ఆయుధంగా సత్యం మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల లో స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిన వ్యక్తి సత్యం అహింస సహనం మానవత్వం సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువల ఆచరించిన వ్యక్తి మన బాపూజీ మహాత్మా గాంధీ జయంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని హాస్టల్ విద్యాధికారి తుల్జారాం గౌడ్ తెలిపారు విద్యార్థుల్లో చదువుకోవాలని పట్టుద ల దేశం కోసం కృషి చేసే సహనం పట్టుదల నిరీక్షణ అహింసా వాదంతో లక్ష సాధనలో పట్టుదల కలిగి విద్యాభ్యాసం కొనసాగించి తల్లిదండ్రులకు గురువులకు దేశానికి నికి పేరు తెచ్చే విధంగా నేటి బాల లే రేపటిబావి భారత పౌరులనే నినాదా నిజం చేయాలని తెలిపా రూ అదేవిధంగా వసతి గృహంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థులు చక్కగా క్రమంగా కూర్చుని యోగ ఆసనాలు సంపూర్ణంగా నేర్చుకోవడం జరిగిందని తెలిపారు అదేవిధంగా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా సంబరాలు విద్యార్థులతో కలసిజరుపుకోవడం జరిగిందని వసతి గృహ అధికారి తుల్జా రామ్ గౌడ్ తెలిపారు

# అన్యాయం జరిగిన కార్మికునికి అండగా నిలుస్తున్న.. రవి సింగ్



**కూకట్పల్లి (ప్రజాబలం)అక్టోబర్ 02:** గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియా జెసిజి" కంపెనీ లో కృష్ణ అనే కార్మికుడు కంపెనీలో గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు. కంపెనీ యజమాన్యం కృష్ణ అనే కార్మికునికి కు గత సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది.రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ మేనేజ్ మెంట్ ను ఎన్నిసార్లు అడిగిన కృష్ణ అనే కార్మికులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు కృష్ణ కు రావాల్సిన సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది.కార్మికుడు కృష్ణ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడం లో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు,ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 90వ ఆదర్శ వివాహం

### కులం మతం పోవాలంటే సమాజంలో ఆదర్శ వివాహాలు జరగాలి
### సంఘం జిల్లా నాయకులు మడుపల్లి గోపాలరావు
### ప్రేమికులు ఆత్మహత్యలతో కాదు ఆదర్శాలతో ముందుకు పోవాలి సిఐటిసి జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 2:**సమాజంలో కులం మతం పోవాలంటే కులాంతర మతాంతర ఆదర్శ వివాహాలు చేసుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు మడుపల్లి గోపాలరావు యువతకు పిలుపునిచ్చారు.స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యూష గోపీచంద్ల 90వ ఆదర్శ వివాహం సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ అధ్యక్షతన జరిగింది.



తల్లాడ మండలం మద్దునూరు గ్రామ వాస్తవ్యులు ఇనపనూరి జయ తిరుపతిరావు లక్ష్మీ దంపతుల కుమారుడు ఎనపనూరు గోపీచంద్ వివాహము కరీంనగర్ జిల్లా వనంపల్లి మండలం మాచాపూర్ గ్రామ వాసవిలు మంతెన గట్టయ్య పద్మ వారి కుమార్తె మంతెన ప్రత్యూష ల వివాహం ఈ కార్యనిర్వాహకులుగా మూడుపల్లి గోపాలరావు వివరించి ఈ వివాహాన్ని జరిపించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ సమాజంలో నిజమైన ప్రేమను బతికించేందుకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేయడం మంచిదని ఆయన అన్నారు. తల్లిదండ్రులను ఎదిరించి వ్యూహాలు చేసుకోవద్దని వారిని ఒప్పించే చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కులం మతం ప్రాంతం నీతి జాతి ఆస్తి అంతస్తు పరువు పేరుతో ప్రేమికుల మీద తీయడం సరైన కాదు అని అన్నారు. అలా నిజమైన ప్రేమికుల విడదీస్తే వారికి అండగా ప్రజాస్వాలు ఉంటాయని ఆయన తెలియజేశారు.ఈ వివాహ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, సిఐటియు జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, కూరపాటి శ్రీను, శ్యామ్, డి వైఎఫ్ఐ నాయకులు ఎర్ర సాయి, సునీల్, శభాష్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన బోనాల శ్రీనివాస్



పురాణపుల్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రజాఎక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ప్రజాఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఉలుకుందాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హద్నూర్ సీఐగా నర్సింహులు బాధ్యతల స్వీకరణ



**జహీరాబాద్ రూరల్, అక్టోబరు 2 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా ఎం. నర్సింహులు శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో ఆయన విధుల్లో చేరారు. ఎం. నర్సింహులు గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీపై జహీరాబాద్ రూరల్ సర్కిల్‌కు వచ్చారు. ఇప్పటివరకు సీఐగా విధులు నిర్వహించిన హనుమంతు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నర్సింహులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహులు మాట్లాడుతూ రూరల్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలకు పోలీసు శాఖ సేవలు మరింత చేరువయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# గుండెపోటుతో మండల విద్యాధికారి మృతి



**మెదక్ ఉమ్మడి జిల్లా ప్రజాబలం ప్రతినిధి యెదుగని అంజయ్య ::** నిజాంపేట: నిజాంపేట మండల విద్యాధికారిగా గత ఏడు నెలలుగా సేవలందిస్తున్న శ్రీనివాస్ రెడ్డి (58) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానిక ఉపాధ్యాయులు తెలిపారు. ఇంట్లో ఉండగా ఛాతీలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అంత్యక్రియలు సిద్దిపేట జిల్లా ఇరుకోడు లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన మృతిపై ఉపాధ్యాయులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# కే. వెంకటాపూర్ లో.. గాంధీ జయంతి



**మెదక్ ఉమ్మడి జిల్లా ప్రజాబలం ప్రతినిధి యెదుగని అంజయ్య** :నిజాంపేట: నిజాంపేట మండలం కే వెంకటాపూర్ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వతంత్రం కోసం గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు గాంధీజీ చూపిన అహింస, సత్యం, మార్గాలు నడవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రేమలత, మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు



**మెదక్ ఉమ్మడి జిల్లా ప్రజాబలం ప్రతినిధి యెదుగని అంజయ్య** నిజాంపేట:ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వానికి తెలియజేస్తున్న జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని శుక్రవారం నిజాంపేట జర్నలిస్టులు గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్నీ సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాములంటిదని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం జర్నలిస్టులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండారీ చంద్రయ్య, స్వామి, సిద్ధరాములు, శ్రీకాంత్ ఉన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు



**మెదక్ ఉమ్మడి జిల్లా ప్రజాబలం ప్రతినిధి యెదుగని అంజయ్య** నిజాంపేట: ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వానికి తెలియజేస్తున్న జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని శుక్రవారం నిజాంపేట జర్నలిస్టులు గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్నీ సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాములంటిదని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం జర్నలిస్టులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండారీ చంద్రయ్య, స్వామి, సిద్ధరాములు, శ్రీకాంత్ ఉన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ వర్కర్ల కు ఘన సన్మానం.







**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 2:**భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ పట్టణంలో మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం ఒక వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశంగా తీసుకుని దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ నిర్వహిస్తున్నాం. సమాజంలోని వివిధ వర్గాలకు సేవ చేయడం, ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు.

అంగన్వాడీ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించడం వంటి అనేక సేవలను అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని నంబూరి పేర్కొన్నారు. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే అంగన్వాడీ కార్యకర్తల సేవలు ఎంతో విలువైనవి. వారి కృషిని గుర్తించి గౌరవించడం మన సామాజిక బాధ్యత. సేవా భావంతో పనిచేస్తున్న ప్రతి అంగన్వాడీ వర్కర్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని నంబూరి పిలుపునిచ్చారు.

ఒక మొక్క నాటడం అంటే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి మన వంతు బాధ్యత నిర్వర్తించడం. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలి" అని అన్నారు.

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా రాబోయే రోజుల్లో కూడా ప్రజా సేవ, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాలను సత్తుపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా నిర్వహిస్తామని నంబూరి రామలింగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు సభ్యురాలు పెరిక స్వర్ణలత, మండల ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్, పెరిక కిరణ్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి చౌడ స్వాతి, వేము అశోకు, చౌడ నాగేశ్వరరావు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కూలీల ప్రమాద ఘటనపై ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి దిగ్భ్రాంతి

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 2:**ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన కూలీలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారనే విషయం తెలుసుకుని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలంలోని పంగిడి సమీపంలో పత్తి తీసే పనులకు వెళ్లి ఆటోలో వస్తుండగా.. లారీ ఢీకొని దొంతు సరుపు భారతమ్మ(55) అనే మహిళ మృతి చెందగా, మరో మహిళ పరిస్థితి విషయమంగా ఉండడం, 12 మంది కూలీలు గాయాల పాలయ్యారనే విషయం తెలుసుకుని..దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడి..మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు.

# మల్లవరం గ్రామపంచాయతీలో బాల్య వివాహాలకు తావు లేదు. ఎంపీడీవో శ్రీధర్ రాజు, సర్పంచ్






తల్లాడ మండలం, మల్లవరం: మల్లవరం గ్రామపంచాయతీ నందు "చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా" కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ తో కలిసి అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ గ్రామపంచాయతీ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీధర్ రాజు హాజరై మాట్లాడుతూ, బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజలు, తల్లిదండ్రులు, గ్రామస్థాయి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బాలికకు 18 సంవత్సరాలు, ప్రతి బాలుడికి 21 సంవత్సరాలు పూర్తయ్యే వరకు వివాహం చేయకూడదని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మల్లవరం గ్రామపంచాయతీని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది మరియు గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ ఎక్కిరాల రామదాసు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నామని తెలిపారు 2030 లోపు బాల్య వివాహాలు లేని భారతదేశంలో నిర్మించడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని అన్నారు. బాల్య వివాహాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ 112 కి ఫోన్ చేసి తెలపాలని అన్నారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ శాఖ ఏఈ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు

**మెదక్ ఉమ్మడి జిల్లా ప్రజాబలం ప్రతినిధి యెదుగని అంజయ్య** నిజాంపేట:ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వానికి తెలియజేస్తున్న జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని శుక్రవారం నిజాంపేట జర్నలిస్టులు గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్నీ సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాములంటిదని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం జర్నలిస్టులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండారీ చంద్రయ్య, స్వామి, సిద్ధరాములు, శ్రీకాంత్ ఉన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com